# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
బుధవారం । 20 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 11




## మహబూబాబాద్ జిల్లాలో విషాదం
### ఉరేసుకుని ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గంగారం మండలం బావురు గొండలో ఏఆర్ ఎస్ఐ పడిగ శోభన్‌బాబు ఆత్మహత్య చేసుకున్నారు. వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ప్రాణాలు విడిచారు. శోభన్‌బాబు సత్తుపల్లి బెటాలియన్‌లో ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. మెడికల్ లీవ్‌లో సోమవారం ఇంటికి వచ్చిన శోభన్‌బాబు పొలం వద్ద ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. అనారోగ్య సమస్యలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు పేర్కొంటున్నారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ఆరు గ్యారంటీలతో
# కాంగ్రెస్‌లో జోష్

- ఇంటింటికి పోస్టర్ల పంపిణీ ప్రారంభం
- ఇప్పటికే జోడో యాత్రలు,
- ఇంటింటికి కాంగ్రెస్ మ్యానిఫెస్టో నిర్వహణ
- నిత్యం జనాల్లోనే ఉంటున్న కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** ఆరు గ్యారంటీ హామీలతో కాంగ్రెస్ జోష్ మీదుంది. జిల్లాలో ఆరు గ్యారంటీల హామీలను ఇంటింటికి తీసుకెళ్లే ప్రకియను ప్రారంభించారు. సోమవారం చింతకాని మండలంలో మల్లు భట్టి విక్రమార్క పంపిణీ చేశారు. మంగళవారం వైరా మండలంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హామీలను పోస్టలను విడుదల చేసి ఇంటింటికి పంపినీ చేశారు.

జనగర్జన సభ తర్వాత కాంగ్రెస్‌లో కొత్త ఊపు కేరింతలు కొడుతోంది. ఆరు గ్యారంటీ హామీలతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం ప్రారంభించారు. జనగర్జన సభలో సోనియా గాంధీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా రాబోయే ఎన్నికల్లో గెలుపును ఒడిసిపట్టుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. అందుకే సభ ముగిసిన మరుసటి రోజే ప్రచారం ప్రారంభించారు. ఇచ్చిన 11లో..

#### ఆరు గ్యారంటీ హామీలు ఇవే...

**1) మహాలక్ష్మి**
-మహిళలకు ప్రతి నెలా రూ. 2500 ఆర్థిక సహాయం
-రూ.500కే గ్యాస్ సిలిండర్
-ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

**2) రైతు భరోసా**
-ప్రతి ఏటా రైతులకు రూ.15 వేలు, కౌలు రైతులకూ వర్తింపు
-వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు
-వరికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్

**3) ఇందిరమ్మ ఇండ్లు**
-ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి రూ. 5 లక్షలు
-తెలంగాణ ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం

**4) గృహ జ్యోతి**
-ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్

**5) యువ వికాసం**
-విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా సంబంధం చెల్లింపులకు గాను భరోసా కార్డు
-ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్

**6) చేయూత**
-వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ చేయించుకుంటున్న వారికి నెలకు రూ.4 వేల పింఛను
-పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలు ఆరోగ్య బీమా

## గిరిజన గ్రామాల్లో మల్టీ స్పెషాలిటీ వైద్య క్యాంపులు
### వెంటనే షెడ్యూల్ తయారు చేయాలి: కలెక్టర్ ప్రియాంక



**భద్రాచలం, సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ):** గిరిజన మారుమూల ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటి వైద్య క్యాంపులు నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో పిఓ ప్రతీక్ జైన్తో కలిసి ఆర్ఓఎఫ్ఆర్, గిరిజన విద్య, గురుకుల,గిరిజన ఇంజనీరింగ్ విభాగం,అంగన్వాడి భవనాలు, సియం గిరి వికాసం,యువజన శిక్షణా కార్యక్రమాలు,జిసిసి,వైద్య ఆరోగ్య శాఖ తదితర ఐటిడిఏ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల ద్వారా అమలు జరుగుతున్న పథకాల ప్రగతిని పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా వచ్చే వారం మల్టి స్పెషాల్టి వైద్య క్యాంపులు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాలు నిర్వహణలో ఆరోగ్య పరిరక్షణకు ప్రజలు పాటించాల్సిన ఆరోగ్య నియయాలను వివరించాలని చెప్పారు. 102, 108 అంబులెన్సులు వెళ్లడానికి రహదారి సౌకర్యం 11లో..

## మన ఊరు-మన బడి పనులు పూర్తి చేయాలి
### పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** మన ఊరు-మన బడి కార్యక్రమంలో మొదటి విడత పనులను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు-మన బడి కార్యక్రమ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలలు ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 195 పాఠశాలల పనులు పూర్తి కాగా, 77 పాఠశాలలు పెయింటింగ్ తో సహా పనులు పూర్తి చేసుకున్నట్లు ఆయన అన్నారు. 95 పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ ల సరఫరా జరిగినట్లు ఆయన తెలిపారు. పనులు పూర్తయిన వాటిలో ఇంకనూ 118 పాఠశాలలకు పెయింటింగ్ పనులు కావాల్సి ఉందని పెయింటింగ్ ఏజన్సీ తో మాట్లాడి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 231 చోట్ల పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. 44 పాఠశాలలకు ఫర్నిచర్ 11లో..

# టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు పారదర్శకంగా జరగాలి

## టీచర్ల యూనియన్ల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్ల యూనియన్ల ప్రతినిధులతో ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియపై కలెక్టర్ సమావేశం నిర్వహించి, యూనియన్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 5 ప్రకారం చేపట్టుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బదిలీల నిమిత్తం టీచర్ల నుండి 3766 దరఖాస్తులు వచ్చినట్లు, 3679 దరఖాస్తులు జిల్లా విద్యాధికారి చే ఆమోదించగా, 87 తిరస్కరణకు అయినట్లు ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయుల బదిలీలు చేపట్టి, ఆ స్థానంలో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి, స్కూల్ అసిస్టెంట్ లకు బదిలీలు కాగానే, ఆ స్థానంలో ఎస్జీటీ లకు పదోన్నతి, ఆ తర్వాత ఎస్జీటీ ల బదిలీలు చేపట్టబడునని ఆయన తెలిపారు. బదిలీల్లో టీచర్ల గ్రీవెన్స్ లను వెంట వెంటనే పరిష్కరిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 375 గ్రీవెన్స్ రాగా, 372 గ్రీవెన్స్ లకు సమాధానం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సెలవులు, జీరో నమోదులు ఉన్న స్కూల్స్ మినహా, అన్ని ఖాళీలను ప్రదర్శిస్తున్నట్లు ఆయన అన్నారు. స్పౌజ్ కేసులు విషయంలో ఆన్లైన్ సమస్యలు ఉంటే చర్యలు చేపడతామన్నారు. అన్ని జాబితాలు ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. మాన్యువల్ దరఖాస్తుల కంటే, ఆన్లైన్ దరఖాస్తులకు జవాబుదారీతనం ఉంటుందని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే వెంటనే సరిదిద్దుకోవాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల ప్రతినిధులు రోస్టర్, మెరిట్ లేకపోవడంతో స్కూల్ అసిస్టెంట్ లకు ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ విషయంలో తప్పులు జరుగుతున్నట్లు తెలిపారు. స్పౌజ్ విషయంలో ఆప్షన్ ఇస్తే, వారి స్పౌజ్ దగ్గరకే వెళ్లాలని అన్నారు. గతంలో పదోన్నతులు తిరస్కరించిన వారికి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ అన్ని పరిష్కరించాక ప్రక్రియ చేపట్టాలన్నారు. 317 జీవో క్రింద బదిలీ అయిన వారి విషయంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. జీవో 42 ప్రకారం దివ్యాంగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ పాటించాలన్నారు. అన్ని యూనియన్ల అభిప్రాయాలను విన్న కలెక్టర్, నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలో పిల్లలకు తల్లిదండ్రుల సంరక్షణ ఎంతో ముఖ్యం

## ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ కామల్ల సునీల్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్19 (మనం న్యూస్ ):** బాల్యంలో పిల్లలకు తల్లిదండ్రుల సంరక్షణ లేక ఎంతో మంది పిల్లలు మానసిక స్థితి కోల్పోతున్నారని, పిల్లలకు యుక్త వయసు వచ్చేవరకు వారి సంరక్షణ చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ కామల్ల సునీల్ అన్నారు. సుమారు 6 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో ని దిల్షుక్ నగర్ లో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ని నిర్వహిస్తున్నామని సుమారు పదివేల మానసిక క్లాసులు ద్వారా అవగాహన కల్పించామని తెలిపారు. ఎంతోమంది పిల్లలు మానసిక స్థితి నుంచి బయటపడి తన పని తాను చేసుకునే విధంగా తయారు చేసామని అన్నారు. సామాన్య పిల్లలతోపాటు జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాలలో విశాఖపట్నం ఖమ్మం జిల్లాలో నూతన సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకి సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలని దాని ద్వారా ఎంతో మంది పిల్లలు సెల్ ఫోన్లకు బానిస అవుతున్నారని ఆయన వివరించారు. ఏకలవ్య సంస్థ ద్వారా మానసిక స్థితి లేని పిల్లలకు తక్కువ ఖర్చుతో థెరపీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన కామల్ల సునీల్ హైదరాబాదు నగరంలో మానసిక మతిస్థిమితం లేని పిల్లలకు ఏకలవ్య చైల్డ్ సంస్థ ద్వారా అవగాహన సెంటర్ ను నిర్వహిస్తున్నందుకు పిండిప్రోలు గ్రామస్తులు ఆయన ఎంతో అభినందిస్తున్నారు. ఇలాంటి సెంటర్లు మా ప్రాంతాలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## 58 జిఓ అమలుపై కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి ప్రభుత్వం జీవో 58 ద్వారా కల్పించిన క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్, అధికారులతో జీవో 58 అమలు ప్రక్రియ పురోగతిపై సమీక్షించి, సమర్పించిన ఫైళ్ల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర పరిశీలన ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేపట్టాలని అన్నారు. జిల్లాలో జీవో 58 క్రింద క్రమబద్ధీకరణ కు 17046 దరఖాస్తులు రాగా, 14266 దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పూర్తికాగా, మిగులు 2780 దరఖాస్తుల క్షేత్ర పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చిరునామా రుజువు నిమిత్తం ఓటర్ ఐడి, ప్రాపర్టీ ట్యాక్స్, రేషన్ కార్డు లను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉంటున్న నివాసం నెంబరు, ఆధారాల్లో ఉన్న ఇంటి నెంబర్ సరిచూడాలన్నారు. జీవో 58 పోర్టల్ లో స్ట్రక్చర్ ఉందా లేదా చూడాలన్నారు. స్థల స్వాధీనం అన్నది మాండేటరీ అని ఆయన తెలిపారు. 2019, ప్రస్తుత గూగుల్ ఎర్త్ మ్యాప్ సమర్పించాలన్నారు. ప్రతి దరఖాస్తును హాబిటేషన్ వారిగా చేపట్టాలన్నారు. జిల్లాలో జీవో 58 క్రింద క్రమబద్ధీకరణ ప్రక్రియ త్వరలోనే పూర్తి చేసేలా పర్యవేక్షణ అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్డీవో కార్యాలయ డీఏఓ శైలజ, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం నిరసన దీక్ష



**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 19(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా మోపబడిన అక్రమ కేసు నిర్బంధాన్ని ఖండిస్తూ మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి సంపద అయిన చంద్రబాబును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.చంద్రబాబు నాయుడు పేరు వాడుకొని ఎందరో లబ్ది పొందారని అన్నారు.చంద్రబాబు నాయుడు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని నిర్దోషిగా కడిగిన ముత్యంలా బయటికి వస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ నిరాహార దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూరపాటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున సూరంశెట్టి రాజేష్ జనసేన పార్టీ నాయకులు మిరియాల నాగేశ్వరరావు, వేమ ఏడుకొండలు రిలే నిరాహార దీక్ష వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో గురిజాల సత్యనారాయణ, దేవరకొండ మోహనరావు, గోసు రామారావు, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, వాసిరెడ్డి శివకుమారి, జవాజి భాస్కరరావు, గంగారపు కృష్ణారావు, వరికుటి రవి,ఎస్ కే లాలు, శీలం నాగిరెడ్డి,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, వంకాయలపాటి జగన్, బోజెండ్ల శ్రీనివాసరావు, వీరమాచినేని నాని పాల్గొన్నారు.



# సెంటర్ లైటింగ్ డివైడింగ్ పనులను పరిశీలించిన చైర్మన్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు హనుమాన్ నగర్ దగ్గర ఉన్న ఫ్లైఓవర్ నుంచి సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వరకు వేంసూరు రోడ్ లో బస్టాండ్ ఔట్ గేట్ దగ్గర నుంచి ఎన్టీఆర్ కాలనీ వరకు సెంట్రల్ డివైడర్ విత్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కే సుజాత , ఈ కార్యక్రమంలో అఙ సురేష్ , పర్వతనేని వేణు, కోట రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు...



# ప్రసన్న గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలోని శ్రీ ప్రసన్న గణపతి తత్వతరంగిణి ఎస్పిజిసిటి ఆధ్వర్యంలో ఎస్జియుసి నిర్వహిస్తున్న శ్రీ ప్రసన్న గణపతి స్వామి వారి 21వ నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమ మహేశ్వర , కౌన్సిలర్ మట్ట ప్రసాద్ ,పట్టణ సెక్రటరీ అంకం రాజు , యువత అధ్యక్షుడు వల్లభనేని పవన్ , సోషల్ మీడియా పర్వతనేని వేణు , వినుకొండ వెంకటేశ్వరరావు ,కోట రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చెయ్యాలి

## సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలోని ప్రతి గ్రామాలలో వైద్య శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ కో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సైదులుకు నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు పగిడి కత్తుల రామదాసు కలిసి వినతి పత్రం అందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటికో జ్వర పీడితులు ఉన్నారని ఆరోపించారు. వెంటనే శిబిరాలు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# కొర్లగూడెం కు ప్రశంసల పంట

## సోలార్ తో నిరంతరం వెలుగులే ప్రధాన ఆశయం
## అన్ని వర్గాల సమాన అభివృద్ధే నా లక్ష్యం
## సండ్ర లేనిదే.... అభివృద్ధి లేదు
## కొర్లగూడెం సర్పంచ్ , బైరెడ్డి నర్సింహారెడ్డి









**కల్లూరు, సెప్టెంబర్ 17( మనం న్యూస్):** 1332 మంది జనాభా. మూడు వేల ఎకరాల విస్తీర్ణం. పది కోట్ల రూపాయల పైనే అభివృద్ధి. వరుసగా 5 సార్లు అవార్డులు. ఇదీ కొర్లగూడెం పంచాయతీకి వచ్చిన అవార్డుల వివరాలు. సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డికి ప్రశంసలు వెల్లువెత్తాయి. మండలంలోని 2 వేల లోపు జనాభా కలిగిన కొర్లగూడెం అభివృద్ధిలో మాత్రం అభినందనీయం. గత దశాబ్ది కాలంలో సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి గ్రామానికి చేసిన సేవలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులతో సత్కరించారు. 2017, 2022 లో పారిశుద్ధ్య, మంచినీటి నిర్వహణకి జిల్లా స్థాయి అవార్డు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయిత్ సత్ వికాస్ పురస్కార్ అవార్డు, 2019, 2021లో పల్లె ప్రగతి కార్యక్రమంలో చేసిన అభివృద్ధికి ఉత్తమ పంచాయతీగా అవార్డు, 2023 లో కేంద్ర ప్రభుత్వం త్రాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన నిషేధం, తడి, పొడి చెత్త నిర్వహణ, సామూహిక ప్రదేశాల్లో పారిశుధ్యం, మురికినీటి నిర్వహణ పలు అంశాలపై గ్రామీణ పారిశుధ్యం పై ప్రత్యేక బృందంతో సర్వే చేయించడం జరిగింది. అందులోనూ కొర్ల గూడమే ముందుంది. 2000 లోపు జనాభా కలిగిన ఉత్తమ పంచాయతీగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డును దక్కించుకుంది. పరిణాత్మకంగా, గుణాత్మకంగా పరిశీలన జరిపి ర్యాంకింగ్ లో ఉత్తమ పంచాయతీ, ఉత్తమ సర్పంచ్ గా అరుదైన గౌరవం దక్కించుకున్నారు. గ్రామంలో గత దశాబ్ది కాలంలో కోటి 26 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, రెండు కోట్ల రూపాయలతో 40 డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వడం జరిగింది. ఈ ఏడాది 50 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం, నాలుగున్నర కోట్లతో బిటి నిర్మాణం, 25 లక్షలతో కమ్యూనిటీ హాల్, పడమటి వాగుపై నాలుగు కోట్ల రూపాయలతో చెక్ డాం, చప్టా లిఫ్ట్ నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. మండలంలో ఎక్కడా లేని విధంగా 25 లక్షలతో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం చేపట్టడం జరిగింది. పారిశుధ్యం పై దృష్టి పెట్టేందుకు ట్రాక్టర్, ట్రక్కు ,ట్యాంకరు ను10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి గ్రామాభివృద్ధి పనులు చేస్తూనే దానిపై ఉన్న అప్పు తీర్చడం జరిగింది. ఎస్సీ కాలనీలో నూరు శాతం సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశాను. డబల్ బెడ్ రూమ్ కాలనీలో మాత్రమే సీసీ నిర్మాణం జరగాల్సి ఉంది. రైతు వేదికకు 24 లక్షలు, స్మశానవాటికకు 12 లక్షలు, డంపింగ్ యార్డ్ కు 2లక్షల 50 వేలు, సామూహిక ఇంకుడు గుంతలకు 96 వేలు రూపాయలతో నిర్మాణం చేపట్టడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు 20వేల లీటర్లతో ఓవర్ హెడ్ ట్యాంకర్ నిర్మించారు. అభివృద్ధి అద్భుతంగా జరిగినప్పటికీ గ్రామానికి ఇంకా ఏదో చేయాలని ఉందని కొర్లగూడెం గ్రామ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన ప్రతి అభివృద్ధి సండ్ర సహకారంతోనే జరిగిందని అన్నారు. కొర్లగూడెం గ్రామపంచాయతీకి వచ్చిన ప్రశంసలు సత్తుపల్లి శాసనసభలు సండ్ర వెంకట వీరయ్య కే చెందుతాయని ఆయన కొనియాడారు. గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సుమారు 50- 60 లక్షల వరకు సిసి రోడ్లు నిర్మాణం జరిగితే గ్రామంలో నూటికి నూరు శాతం సిసి రోడ్ల నిర్మాణం పూర్తవుతుందని, అనంతరం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, నిర్మాణములపై దృష్టి పెట్టాలనేది మా ఆలోచన అన్నారు. గ్రామములో నిరంతరం విద్యుత్ వెలుగులు విరజిమ్మాలనేది నా జీవిత ఆశయమని అన్నారు. గ్రామంలో సొంత సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనేది నా లక్ష్యం. ఆర్థిక వనరులు సహకరిస్తే గ్రామంలో 10 నుండి 15 నివాస గృహాలకు రూఫ్ టాప్ సోలార్ పవర్ ఉత్పత్తి చేయాలనేది నా ఆలోచన.గతంలో సోలార్ ప్రాజెక్టు రిపోర్ట్ తో అప్పటి జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ను కలవడం జరిగిందని, కానీ కరోనా కారణంగా నిధులు నిలిచిపోవడంతో లక్ష్యం కుంటుపడిందని అన్నారు. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చొరవతో గ్రామంలో సోలార్ వెలుగులు విరజిమ్మాలని ఆశిస్తున్నానని అన్నారు. పొలాలకు వెళ్లే దారుల నిర్మాణంకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సకాలంలో పూర్తి చేస్తానని అన్నారు. రైతుల సంక్షేమం కోసం సొసైటీ కార్యాలయము, గోడౌన్ మంజూరు చేయాలని కోటి రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని అనుమతులు వస్తే సకాలంలో పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన సెక్రెటరీ శ్రీనివాసరావు, పాలకవర్గం, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర, జిల్లా స్థాయిలోని గుర్తింపు తెచ్చుకున్న కొర్లగూడెం పంచాయతీని మండలంలోని ప్రతి పంచాయతీ ఆదర్శంగా తీసుకొని ప్రజల మన్ననలను పొందాలని మండల ప్రజలు అంటున్నారు.ఇలాంటి సర్పంచ్ దొరకడం మా అదృష్టం. కొర్లగూడెం నివాసి చాట్ల సునీల్ కుమార్గ్రామంలో ఏదైనా పనిచేయాలంటే పట్టువీడని విక్రమార్కుడిలా తన పనిచేసే వరకు ఎమ్మెల్యే సండ్ర చుట్టూ అధికారులు చుట్టూ తిరిగి సాధించుకునే నైజం. 10 సంవత్సరాలలో సర్పంచ్ గా గ్రామానికి కోట్ల రూపాయల నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేశారు. ఇలాంటి సర్పంచ్ మా గ్రామానికి దొరకడం మా అదృష్టం గా భావిస్తున్నాము.

## వర్గీకరణ కోసం రిలే నిరాహారదీక్ష



**కల్లూరు, సెప్టెంబర్ 19( మనం న్యూస్):** ఎన్నో ఏళ్ళుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న పట్టించుకోని గత ప్రభుత్వాలు, వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి నల్లగట్ల వేణు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంచపోగు సురేష్ ఆధ్వర్యంలో వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. సెప్టెంబర్ 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని, మాదిగల న్యాయమైన కోరిక నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్కా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బొల్లేపోగు కృష్ణ, ఇనపనూరి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి నాగరాజు, రావూరి సీతారాములు, కంచపోగు రాజా,జొన్నలగడ్డ లక్ష్మణ్ ,గంధం కృష్ణ,రాయల సుందరం పాల్గొన్నారు.

## మిస్సయిన మొబైల్ ఫోను ఫిర్యాదు దారునికి అందజేత



**మధిర, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామానికి చెందిన వ్యక్తి వారం రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ పోయిందని రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశాడు. మొబైల్ మిస్సింగ్ పై ఎస్ఐ రఫీ విచారణ చేపట్టి ట్రేస్ అవుట్ చేసి కనుగొన్నారు. కనుగొన్న మొబైల్ ను ఫిర్యాదుదారునికి మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఎండీ ఉఫాతుల్ రఫీ అందజేయడం జరిగింది. వేగంగా స్పందించి పోగొట్టుకున్న ఫోనును కనుగొని అందజేసిన రూరల్ ఎస్సై కి ,వారు సిబ్బందికి ఫిర్యాదుదారుడు కృతజ్ఞతలను తెలియజేశారు.

## శిక్షణ శిబిరానికి హాజరైన విద్యాశాఖ అధికారి



**భద్రాచలం, సెప్టెంబర్ 19( మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలోని కొర్రాజులగుట్ట శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్నతి శిక్షణా శిబిరం(హిందీ) లో ఉపాధ్యాయులను ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరా చారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యా శాఖాధికారి ఎస్. సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, నాగరాజ శేఖర్, రిసోర్స్ పర్సన్స్, 4 మండలాల హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# 'హ్యాపీ టూ హెల్ప్ యు' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసిలకు దోమ తెరలు పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి):** 'హ్యాపీ టూ హెల్ప్ యు' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు దోమ తెరలు, పిల్లలకు పలకల పంపిణీ చేశారు. కొన్నేళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలో, ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా జీవిస్తున్న ఆదివాసిలకు 'హ్యాపీ టూ హెల్ప్ యు' ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రకాల సహాయాలు చేస్తూ అందుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తలపై గ్రామ పంచాయతీ కొమరం భీంనగర్ అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు దోమ తెరలు, బియ్యం, దుస్తులు, అరటిపండ్లు మరియు పిల్లకు పలకలు అందచేసారు. గత 25 సంవత్సరాల క్రితం వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చి ఆడివిలో కొన్ని కుటుంబాలు నివాసిస్తున్నాయి, కొన్ని రోజుల నుంచి వాతావరణ మార్పిడి వలన విష జ్వరాలతో బాధపడుతున్నరని తెలుసుకొని హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు దాతల సహాయ సహకరాలతో వారికి దోమ తెరలు, బియ్యం, దుస్తులు, అరటి పండ్లు , పిల్లలకు పలకలు అందించారు.



మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా రాజేష్, వారి కుటుంబసభ్యుల సహాయ సహకరాలతో గిరిజనులకు దోమతెరలు, బియ్యం, దుస్తులు, అరటి పండ్లు , పిల్లలకు పలకలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లేంటిల్, నవీన్, వినయ్, మనీష్, ముకేష్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీ సీ రోడ్లకు భూమి పూజ చేసిన సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ

**కల్లూరు టౌన్, సెప్టెంబర్ 19(మనం న్యూస్ ):** మండల పరిధి చెన్నూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య చొరవతో చెన్నూరు గ్రామ మహిళా సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు లు , కలసి మంగళవారం గ్రామంలో సీ సీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను వారు ఘనంగా ప్రారంబించారు. వీటికి సంబంధించిన నిధులు ఎస్, డీ, ఎఫ్ , నిదుల నుండి మంజూరు అయినట్లు పంచాయితీ రాజ్ విభాగం డి ఈ ఓ ప్రకటనలో తెలిపారు. వీటి అంచనా విలువ సుమారుగా 50 లక్షల రూపాయలతో ఈ నిర్మాణాలు చేపడుచున్నట్లు ఆయన మీడియాతో అన్నారు. అనంతరం చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రం లో లేని విధం గా మన తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,సీఎం గా సమయంలోనే ఈ అభివృద్ధి జరుగుతుందని, ముమ్మాటికీ చెప్పక తప్పదు. ఇటువంటి అభివృద్ధి చూడలేక కొంతమంది దుష్ట శక్తులు బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని , ఇటువంటి అభివృద్ధిని మీరు తిరిగినంత కాలంలో ఎక్కడైనా చూశారా అని రామారావు వారికి సూటిగా ప్రశ్న వేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పక్షం వారు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని కుయుక్తులు పన్నినా కూడా విజయం సాధించేది మాత్రం తెలంగాణ రాష్ట్రం లో కే సీ ఆర్ ఏ అని , సత్తుపల్లి నియోజకవర్గంలో మరలా సండ్ర వెంకటవీరయ్య విజయం ఖాయమని పాలెపు రామారావు అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ , సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు , పి ఆర్ ఏ ఈ వెంకటేశ్వరావు ,యం పీ టీ సీ లు జినుగు శ్రీనివాసరావు , కంచపోగు యశోద, మాదల జమలయ్య , మన్ని వెంకటేశ్వరరావు, గ్రామ సెక్రటరి , బి.ఆర్.ఎస్ గ్రామ



నాయకులు జాలా అప్పారావు, జాలా వెంకటకృష్ణ, మాదల వెంకటేశ్వరరావు , మాదల రవి, పసుమర్తి వెంకటేశ్వరావు, జలా అప్పారావు , శీలం రామిరెడ్డి, సాధం కృష్ణయ్య భోగిన బోయిన పెద్ద కృష్ణయ్య భోగిన బోయిన చిన్న కృష్ణయ్య,చాట్ల రంజిత్, చాట్ల ప్రభాకరరావు,కంచపోగు లక్ష్మయ్య, చాట్ల ప్రభాకర్రావు కంచపోగు కాటయ్య ,కంచపోగు రవి, కంచపోగు రాజా ,మధు, రాంబాబు,పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# మహిళా బిల్లు ఆమోదం పట్ల ఎన్ఎఫ్ఐ డబ్ల్యు హర్షం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం శేషగిరి భవన్లో స్టేట్ పిలుపుమేరకు మహిళా బిల్లు ఆమోదం పట్ల ఎన్ఎఫ్ఐడబ్ల్యు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భారత జాతీయ మహిళా సమాఖ్య నేత, ప్రముఖ పార్లమెంట్ సభ్యురాలు గీత ముఖర్జీ 1996 సెప్టెంబర్ 12 వ తేదిన పార్లమెంట్లో పెట్టిన ఈ బిల్లు కోసం మహిళా సమాఖ్య గత 27 ఏళ్లుగా పోరాటం సాగిస్తూనే వుందని, చివరకు భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ ద్వారా కోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందని, కోర్టు కూడా ఈ విషయం లో సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి మహిళా రిజర్వేషన్ అవశ్యకతను వివరించిందని, అనేక మార్లు రెండు సభలలో అనేక అడ్డంకులను , ఎదుర్కొని నేడు ఆమోద ముద్ర పొందిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం పూర్తిగా మన నేత గీతా ముఖర్జీకి మహిళా సమాఖ్యదేనని మహిళా సాధికారత కోసం కృషి చేసి మహిలారిజర్వేషన్ బిల్లు కోసం పార్లమెంట్ జాయింట్ సెలెక్ట్ కమిటీ చైర్మన్ గా దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి అన్ని రాష్ట్రాల అందరి అభిప్రాయాలను సేకరించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి అది సాధించే వరకు 27 సంవత్సరాల పోరాటమే లక్ష్యంగా, ఉద్యమ బాటను అందించిన,నేడు బిల్లు ఆమోదం ద్వారా మనకు మహిళా లోకానికే వన్నె తెచ్చిన గీత ముఖర్జీకి నివాళులు అర్పిస్తూ బిల్లు ఆమోదాన్ని స్వాగతిస్తూ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజ, ఆర్గనైజ్ సెక్రెటరీ కరిష




రత్నకుమారి, ఉపాధ్యక్షురాలు జ్యోతి కార్యవర్గ సభ్యులు మిడ్ డే మిల్స్ జిల్లా అధ్యక్షురాలు సత్తెనపల్లి విజయలక్ష్మి, పొలమూరి ధనలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, అమ్రోజి లావణ్య, అన్నపూర్ణ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సేవ కార్యక్రమం నిర్వహణ



**భద్రాచలం, సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):**

స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయితీ ఐటీసీ వావ్ సిఇ సెస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న తడి, పొడి, హనికారక చెత్త నిర్వహణ పై జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారి చేత ర్యాలి నిర్వహించారు. గ్రామపంచాయితీ ఇఓ. వెంకటేశ్వర్లు తమ సందేశంతో ప్రారంభించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవం కాదం, ఉపాధ్యాయిలు, గ్రామ పంచాయితీ సెక్రటరీ శ్రీకాంత్, సూపర్ వైజర్. ప్రేమ్ కుమార్, ప్రోగ్రామ్ కో తోనేటర్. రమ్య, షీర్ట్– కోఆర్డినేటర్ ,రాజేశ్యం పాల్గొన్నారు.

# ఆమ్ బజార్లో ధ్వంసం అయిన మంచినీటి పైప్ లైన్

...మిషన్ భగీరథ ఎస్ఈ తో ఫోన్లో మాట్లాడి పరిష్కరించిన ఎమ్మెల్యే

**ఇల్లందు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని ఆమ్ బజార్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లి మంచినీటి పైప్ లైన్ సోమవారం సాయంత్రం ధ్వంసం అయింది. పైప్లైన్ పగిలిపోవడంతో భారీ ఎత్తున నీరు ఎగిసి పడే, నీరంతా కూరగాయల మార్కెట్ వరకు వరదల ప్రవహించి సమీప దుకాణాలలోకి ప్రవేశించింది.12 అంగుళాల తాగునీటి పైపు లైన్ నుండి ప్రవాహంగా వచ్చిన నీరు బట్టల షాపులోకి చేరింది.ఆమ్ బజార్ నిర్మించిన డ్రైనేజీ నేడు ఆ ప్రాంత వాసులను ఆదుకుంది. పగిలిన పైపై నుంచి నీరు ప్రవాహంగా వస్తు డ్రైనేజీలోకి వెళ్లడంతో ఆ ప్రాంతంలోని దుకాణాల్లోకి నీరు వెళ్లకుండా ప్రమాదం తప్పింది . డ్రైనేజీ లేకపోతే నీరు రోడ్డుపైకి వరద ప్రవాహంగా చేరిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగడమే కాక ఆ ప్రాంతంలోని షాపులన్నీ నీటితో నిండిపోయేవి. ప్రస్తుతం ఇలాంటి ఇబ్బంది లేకుండా పైప్ లైన్ నుండి చిమ్ముతున్న నీరు డ్రైనేజీలో కలిసిపోవడంతో స్థానిక వాసులు ఊపిరి పీల్చుకున్నారు పైపులైన్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేపట్టణంతోపాటు మండలం ఇతర ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేసి మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అయిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే హరిప్రియ పరిశీలించారు. తక్షణమే ఫోన్



లో మిషన్ భగీరథ ఎస్సి కి సమాచారం అందించి వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశంతో మంగళవారం పనులను పూర్తి చేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో ఆమ్ బజార్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు ఎక్కడికి అక్కడికి నిలిచిపోయేదని , నూతన డ్రైనేజీ నిర్మించడం మూలాననేడు పైప్ లైన్ పగిలి భారీ ఎత్తున నీరు ఎగిసిపడడంతో ఎలాంటి ప్రమాదం తప్పకుండా నీరంతా డ్రైనేజీలోకి వెళ్లడంతో ప్రమాదం తప్పిందని వ్యాపారస్తులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా బీసీ కాలనీలో వినాయక చవితి

– ఒకే విగ్రహంతో ఐకమత్యం చాటిన కాలనీవాసులు



**కారేపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్):** ఆది దేవుడి పండుగ సోమవారం మండలంలో వైభవంగా జరిగింది. కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కాలనీవాసులు అందరూ కలిసి ఒకే విగ్రహం ఏర్పాటు చేసి తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు.బీసీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహణలో వేద పండితులు నాగ సాయిశర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకులను ఘనంగా నిర్వహిస్తుంది. గణనాధుని మండపాన్ని అత్యంత సుందరీకరంగా నిర్మించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలను పాటించారు.అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ గణనాథున్ని కొలుస్తూ,ఆట పాటలతో సందడి చేస్తూ, నవరాత్రులు పూజలు నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహించి, ఆ గణనాథుడు ఆశీస్సులు పొందుతున్నారు. మండపం వద్ద పూజలతో పాటు అనేక రకాల పనులలో సైతం చిన్న పెద్ద మహిళ అందరూ కలిసి పాలుపంచుకుంటూ తమ ఐకమత్యాన్ని చాటుతున్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**బూర్గంపహడ్**

**సెప్టెంబర్ 19 (మనం న్యూస్):**

బూర్గంపహడ్ మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా బురద రోడ్లతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు సీసీ రోడ్ల నిర్మాణంతో విముక్తి కలుగనుంది. ఎమ్మెల్యే రేగా కాంతరావు కృషితో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. పలు సీసీ రోడ్ల నిర్మాణం జరిగిన విషయం కూడా విధితమే. బూర్గంపహడ్ గ్రామ పంచాయతీలో మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి రోడ్లకు చెందిన 8వ వార్డులో గల సీసీరోడ్డుకు మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ సిరిపురం స్వప్న శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, వార్డు మెంబర్ తోకల సుమతి, బిఆర్ఎస్ మండల నాయకులు తోకల సతీష్ తో పాటు గ్రామ పెద్దలు గొనెల నర్సింహారావు, నడికొప్పుల రాములు, తోకల వెంకన్న, ఘని యువ నాయకులు మందా ప్రసాద్, గుండె సతీష్, తోకల సాయి, ప్రశాంత్, సతీష్, సందీప్, ప్రసాద్, జంపన్న పలువురు గ్రామస్థులు కుబ్బరికాయలు కొట్టి అనంతరం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రేగా కాంతరావు కు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాదన పై ప్రత్యేక సమావేశం

**ఇల్లందు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** స్థానిక వై సి ఓ ఏ క్లబ్ లో మంగళవారం ఇల్లందు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిఎం (సిపిపి) జక్కం రమేష్, జిఎం (సర్వే) పి ఎస్ కే రవి జిఎం (క్వాలిటి) నారాయణ రావు కార్పొరేట్ అధికారులు పాల్గొన్నారు ఈసందర్భంగాజక్కంరమేష్ .మాట్లాడుతూలక్ష్యసాధన లో ఇల్లందు ఏరియా ఎప్పుడు ముందు ఉంటుందని గత సంవత్సరంలో ఎలా అయితే లక్ష్యాలను సాధించారో రాబోవు 2024-25 సంవత్సరంలో కూడా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని వారు కోరారు. అదేవిధంగా లక్ష్యసాధన తోపాటు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడం కీలకమని, అందుకు అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. తర్వాత ఏరియా ఉపరితల గనుల ఉత్పత్తి వివరాల గురించి సంబంధిత అధికారులతో చర్చించి తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం నూతన జె.కె ఉపరితల గని పనులను పర్యవేక్షించి వాటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, కార్పొరేట్ అధికారులు ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) బి.రవి, డి.జి.యం.(పి.పి)శ్యామసుందర్, ఇతర అధికారులు దిలీప్ కుమార్, వినోద్ కుమార్ ఏరియా



అధికారులుఏ.జి.ఎం(ఐ.ఇ.డి)యం.గిరిధరరావు,ప్రాజెక్ట్ ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డి.జి.యం.(వర్క్ షాప్) విజయ శేకర్ బాబు, డి.జి.యం.(సర్వే) బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్ రావాలని ఆలయంలో పూజలు

**కారేపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) :** నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ, వెంటనే బెయిల్ రావాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లి లో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా అదికార ప్రతినిది మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు మోకాళ్లపై కూర్చుని పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చ లేకుండా చంద్రబాబు నాయుడు జీవితం సాగిందని అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు తాత్కాలికమైనని ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ తో పాటు యావత్ దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా బెయిలు పై రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాసాని లక్ష్మీనారాయణ, యండి యాకూబ్ అలి, కంచి రమేశ్, దుగ్గినపూడి కొండ్రలావు, చిన్ని శ్రీనివాసరావు, అలెం వెంకటేశ్వర్లు, బి ముఖర్జీ, గంగరబోయిన శ్రీనివాసరావు, చేరుకూరి రామారావు, సాయిన్ని సైదయ్య, రామకృష్ణ, డి సక్రు, ముప్పారపు వెంకటేస్వర్లు, కొత్త తీరపయ్య,



కోటాచారి, పొలురి రామారావు, దూలిపాళ్ల బాస్కర్రావు, యెల్ నరేశ్, జీ నరేష్ , డి వెంకటేశ్వర్లు, టి వెంకటేస్వరులు, మంగిలాలు, వడ్డె అనంతయ్య తదితరు పాల్గొన్నారు.

# వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

**ఇల్లందు, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వాడవాడలా వినాయక చవితి పండగ పురస్కరించుకొని గణపతి మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా ఇల్లందు పట్టణ పరిధిలో సోమవారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ వినాయక చవితి పండుగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆమ్ బజార్లో కొలువుదిరిన విఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఇల్లందు నియోజకవర్గ బాగుండాలని వినాయకుడిని కోరుకున్నారు. సకల శుభాలు కలిగించే అరిష్టాలు నివారించాలని కొబ్బరికాయ కొట్టారు. అనంతరం కూరగాయల మార్కెట్లో కలియతిరిగి ప్రతి ఒక్కరిని కలిసి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు .ఒక్కసారిగా కూరగాయలు మార్కెట్లో వస్తున్న ఎమ్మెల్యే హరిప్రియను చూసి మార్కెట్ యజమానులు ఎదురెళ్లి స్వాగతం పలుకుతూ సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ ధమ్మలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె జానీ బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస రెడ్డి,18వార్డ్ కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, మండల కో ఆప్షన్ సభ్యులు ఘాజీ, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్ బిఆర్ఎస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు...............

**ఇల్లందుఆమ్ బజార్ నెహ్రూ చౌక్ లో విగ్నేశ్వరునికి పూజలు**

సింగరేణి మర్చంట్ అసోసియేషన్ జుగల్ కిషోర్ ఆధ్వర్యంలో ఆమ్ బజార్ పై బజార్ లో గల హమాలీ కార్మికుల వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో ముఖ్యఅతిథిగా మునిసిపాలిటీ మున్సిపాలిటీ చైర్మన్ డీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈనెల 22వ తారీఖున శుక్రవారం కుంకుమ పూజ . 27 తారీఖున ఉదయం గణపతి హోమం మధ్యాహ్నం 11 గంటల 45 నిమిషాలకు మహా అన్నదానం ఉందని ఇల్లందు పట్టణ పరిసరాల ప్రాంత ప్రజలు వినాయక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్ బట్టేడ్ ఆమ్ బజార్ హమాలీకార్మికులుపాల్గొన్నారు.

వై.సి.ఓ.ఎ క్లబ్ లో గణేష్ నవరాత్రి



ఉత్సవాలుఇల్లందు సింగరేణి ఏరియా వై.సి.ఓ.ఎ క్లబ్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభ మైయాయి. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా సింగరేణి అధికారులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు 9 రోజుల పాటుఘనంగానిర్వహించబడుతాయని తెలిపారు. తొమ్మిది రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో కార్మికులు, అదికారులు కుటుంబ సమేతంగా పాల్గొనా లని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఏరియా జి.యం జాన్ ఆనంద్, సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, ఏరియా సేఫ్టీ పి.శ్రీనివాసు, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ మహేష్,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి,అధికారులు పాల్గొనారు.

# గణేష్ మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి) :** కొత్తగూడెంలోని కోర్టు ప్రాంగణంలో జాబ్ టైపిస్ట్ గా వృత్తి చేసుకుని జీవిస్తున్న గణేష్ మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ సంతాపం ప్రకటించారు. ఆకస్మికంగా అనారోగ్యం పాలైన గణేష్ ను ఖమ్మం తరలించగా, అక్కడ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. గత 30 సంవత్సరాలుగా గణేష్ కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో జాబ్ టైపిస్టు గా పని చేస్తున్నారు. కొత్తగూడెం న్యాయవాదుల తరపున, కొత్తగూడెం బార్ అసోసియేషన్ గణేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన ప్రకటించారు. మంగళవారం గణేష్ మృతికి సానుభూతిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని భార్ అసోసియేషన్ హాల్లో సమావేశమై కొత్తగూడెం బార్ అధ్యక్షుడు సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు సంతాపం ప్రకటించారు.



# అంగన్వాడీ ఉద్యోగులకు కాంగ్రెస్ సంఘీభావం

## చీ విజయ్ గాంధీ నేతృత్వంలో దీక్షాస్థలి వద్ద ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమ్మెబాటపట్టిన అంగన్వాడీ సిబ్బందికి సంబంధించిన న్యాయపరమైన అంశాలకై వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ...వారి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చేలా మద్దతుగా కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు నేతృత్వంలో....ప్రజాప్రతినిధులు...నాయకులుకార్యకర్తల సమన్వయంతో దీక్షాస్థలివద్ద సంఘీభావ నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడి, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, వీరబాబు, కైపు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, పోలుకొండ ప్రభాకర్, చిప్పా రాజు, ధర్మయ్య, బద్రు, యూత్ కాంగ్రెస్ సభ్యులు నిమ్మల హరీష్ యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు భూక్యా సుగుణ, యువజన శ్రేణులు కోర్సా వెంకట్, ముర్రం రాంబాబు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నిరసనకు సిపిఎం సంఘీభావం



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామం లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన దీక్షకు సిపిఎం పార్టీ మండల కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాజకీయాలతో వ్యక్తిగత కక్షలు మంచివి కావని అభిప్రాయపడ్డారు చంద్రబాబు నాయుడు పేరు ప్రతిష్ట ఉన్న వ్యక్తిని ఆధారం లేని కేసులు పెట్టి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అధికారం బలముతో కేంద్రంలో బిజెపి ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందని అదే పద్ధతులను రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ఆ విధంగా అనుసరిస్తున్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుని చూస్తుంటే కచ్చితంగా దాని వెనక బిజెపి పెద్దలు వున్నారని స్పష్టమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన పాండవుల రావణాసు రాయల వెంకటేశ్వర్లు కందుకూరి నాగేశ్వరావు సాధిక మీనా పాల్గొన్నారు.

# కోణార్క్‌లో గంజాయి లభ్యం



**ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 19(మనం న్యూస్:** మంగళవారం సాయంత్రం 5-30 గంటలకు కోణార్క్ ఎక్స్ ప్రెస్‌లో 45.52 కిలోల గంజాయి లభ్యమైంది. పూర్తి సమాచారంతో జిఆర్పి, ఎక్సైజ్ పోలీసులు మధిర నుండి ఖమ్మం వరకు ట్రైన్ లో చెక్ చేశారు. స్లీపర్ కోచ్ లో ఒక బ్యాగ్, రెండు సూపర్ సంచులలో గంజాయి దొరికింది. ఇందుకు సంబంధించిన వ్యక్తులు దొరకలేదు. పట్టుబడిన మొత్తం 45.52 కిలోల గంజాయి విలువ తొమ్మిది లక్షల రూపాయల వరకు ఉంటుంది. ఈ గంజాయి నీ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి రైల్వే ఎస్ఐ భాస్కర్ రావు కేసు నమోదు చేశారు.

# అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి

... పదవులు ఆశించే వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు

...రాయల నాగేశ్వరావు కారు ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నారు

...మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాసరావు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి తప్ప పదవులు ఆశించే వారికి ఈ పార్టీలో స్థానం లేదని పదవుల కోసం అయితే ఎంతో మంది సీనియర్లు వేచి ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ పేర్కొన్నారు. తిరుమలాయపాలెంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాయల నాగేశ్వరావు సొంత పార్టీలో ఉంటూ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. సొంత పార్టీలో ఉంటూ అధిష్టానం పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన విమర్శించడం తగదని అన్నార.ు సొంత పార్టీలో ఉంటూ పార్టీ ప్రయోజనాలను దృష్టి పెట్టుకోవాలి గాని పదవుల కోసం ఆశించే వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దూరంగా ఉంటుందన్నారు. రాయల నాగేశ్వరావు సొంత ప్రయోజనాల కోసం వివిధ పార్టీలు మారుకుంటూ వచ్చారని, సొంత తండ్రి సిపిఎం పార్టీలో ఉంటే పార్టీ మార్పించలేని వ్యక్తి ఇంకొకరిపై విమర్శలు చేయడం తగదని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా పాలేరులో అధిష్టానం నిర్ణయించిన వ్యక్తి గెలుపు నల్లేరు మీద నడకేనని, పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని పాలేరు ప్రజలు మళ్లీ నిరూపిస్తారని అన్నారు. తుమ్మలను విమర్శించే రాయల నాగేశ్వరావు ముందుగానే బిఆర్ఎస్ మంత్రితో కుమ్మక్కై హస్తం వీడి కార్ ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నారని, తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు, జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య, అజ్మీర తండ సర్పంచ్ అజ్మీర రవి, ఖమ్మం మాజీ మార్కెట్ సభ్యులు గద్దల వెంకటయ్య, బీరోలు ఉప సర్పంచ్ మిరియాల విక్రమ్ రెడ్డి, గోళ్ళ లింగయ్య, అజ్మీర బాలాజీ, కొలిచలం వెంకటేశ్వర్లు, తాటికొండ కిరణ్, షేక్ గోరెమియ, గుంతేటి వెంకటేశ్వర్లు, ఉడుగు ఉపేందర్, షేక్ నజీర్, గద్దల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ నగదు బదిలీ రూపంలో చేయాలి

**జియంపియస్ జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరరావు**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** కురుమ, యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నగదు బదిలీ రూపంలో చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో చేపట్టిన మహాధర్నాకి యాదవ్, కురమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో గొర్రెలు మేకల పెంపుకుందారుల సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో గొర్రెల స్కీం కోసం డీడీలు కట్టి 14 నెలలుగా గడుస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గొర్రెల పంపిణీ కోసం ఎదురుచూస్తున్న యాదవ, కురుములు అందరికీ వెంటనే గొర్రెల పంపిణీ నగదు రూపంలో అందించాలని డిమాండ్ చేశారు. అప్పులు తెచ్చి డిడీలు కట్టి రోజురోజుకీ వడ్డీలు పెరిగి యాదవ, కురుమల ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. దళిత బంధు, బీసీ బందు వంటి పథకాలకి లేని వాటాదనం యాదవ కురుమలు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. డిడీ డబ్బులు కూడా ప్రభుత్వమే భరించి పథకాన్ని అమలు చేయాలని కోరారు. గత రెండు నెలలుగా జిల్లాలో అక్కడక్కడ అరకొరగా గొర్రెల పంపిణీ చేపడుతూ అధికారులు హంగు ఆర్భాటాలకు పోతున్నారని, 11,000 మంది డీడీలు కడితే కేవలం 520 మందికి మాత్రమే నేటి వరకు అందజేయడం జరిగిందని తెలిపారు. పైగా వడ్డీలకు తెచ్చి అప్పుల పాలై ఆ బాధ తట్టుకోలేక ఎవరో ఒకరు గొర్రెలు అమ్ముకుంటే మొత్తం యాదవ, కురమ జాతినే దొంగలుగా చిత్రీకరిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకం యాదవ, కురములు అడిగితే తెచ్చింది కాదని ప్రభుత్వమే తన రాజకీయ లబ్ధి కోసం తెచ్చి ఆచరణలో సాధ్యం కాదని తెలిసి కూడా రకరకాల ఆరోపణలు చేస్తున్నారని వీటిని వెంటనే విరమించుకోవాలన్నారు. తక్షణమే ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని మునుగోడులో హామీ ఇచ్చిన మేరకు నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వం యాదవ్ కురుమల ఆగ్రహానికి గురి కాక తప్పదని పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య, మండల అధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి, కార్యదర్శి యడ్ల తిరుపతిరావు, నాయకులు మార్తి కొండలరావు, జిల్లా డైరెక్టర్ మల్లెబోయిన శ్రీ ను, యర్రా దేశి నరసింహారావు, కనకబండి రమేష్, వలరాజు, నోముల జానయ్య, కొమెర నాగేశ్వరరావు, పచ్చిపాల వెంకటేశ్వరరావు, ధనమూర్తి, ఆవుల వెంకన్న, నవీన్, మీగడ లింగరాజు, చిలకల వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కోనేరు




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి):** మాజీమంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మంగళవారం సాయంత్రం తెలంగాణ ఐటి శాఖ మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొద్ది రోజుల క్రితం బిజెపి జిల్లా అద్యక్ష పదవికి రాజీనామా చేసి, తన తండ్రి సహచరులు సిఎం కెసిఆర్ ను కలిసారు. గతంలో టిడిపిలో సహచరులుగా ఉన్న సిఎం కేసీఆర్ దివంగత మంత్రి, కోనేరు నాగేశ్వరరావు కుమారుడి కోనేరు చిన్నికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని సీఎం కేసీఆర్ హామీనివ్వడంతో మంగళవారం ఉదయం తన మద్దతుదారులు, అభిమానులు, బిజెపి అనుబంధ కార్మికసంఘం బిఎంఎస్ ను వీడి తనతో ప్రయాణానికి సిద్ధమైన నాయకులతో కలిసి సుమారు 300 వందల కార్లతో ర్యాలీగా హైదరాబాద్ ప్రగతి భవన్ కు బయలు దేరారు. మంగళవారం సాయంత్రం మంత్రి కెటిఆర్ కోనేరు సత్యనారాయణకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పోరేషన్ చేయాలని, కొత్తగూడెంకు బైపాస్ రోడ్డు నిర్మించాలని , ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోనేరు కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎంఎల్ సి తాతామధు, ఇల్లందు ఎంఎల్ఎ హరిప్రియ, బిఆర్ఎస్ ప్రకటిత అభ్యర్థులు బానోత్ మదన్ లాల్, తెల్లం వెంకట్రావుతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ క్రీడల్లో సత్తాచాటిన గుడ్ న్యూస్ స్కూల్



**ఏన్కూరు, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** మండల పరిధిలోని తూతక లింగన్నపేట గుడ్ న్యూస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలస్థాయి పాఠశాల క్రీడల్లో సత్తా చాటి పలు విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచారు. ఆటల్లో బహుమతులు సాధించిన బాలబాలికలను మంగళవారం పాఠశాల కళావేదికలపై ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రిటో అభినందించారు. చదువు తోపాటు విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని, సొంత గ్రామాలకు, పాఠశాలలకు మంచి పేరు తేవాలని అన్నారు. మండలస్థాయి క్రీడల స్పూర్తితో జాతీయ స్థాయి వరకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పిఈటి లక్ష్మణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో సినిమా షూటింగ్ ప్రారంభం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శ్రీలక్ష్మి సమ్మక్క క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న గోల్ నెంబర్ వన్ చిత్రం షూటింగ్ ను సోమవారం చిత్రీకరించారు. ఈ చిత్రం షూటింగును స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజా కార్యక్రమం అనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య చిత్రం క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్ర రంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సినిమాలు నిర్మించడం, అత్యంత ఖర్చుతో పాటు సాహసంతో కూడుకున్న వ్యవహామన్నారు. చిత్రం యూనిట్ యాజమాన్యం, సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్రం డైరెక్టర్, హీరోయిన్, నటీనటులు చిత్ర యూనిట్ సభ్యులు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, తునికిపాటి చారి, వడ్డే జగన్, గోరంట్ల కృష్ణయ్య, నున్న వెంకటేశ్వరావు, కొమ్మినేని భాస్కరరావు, తిగుళ్ల సత్యం, పూజారి ఇంగువ రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్లు జరిగిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** హైదరాబాద్ అపోలో హాస్పిటల్ నందు కాకరవాయి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ జిలాని కుమార్తె వహీమా బేగం ని పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఆ హాస్పిటల్ నందు నాయుడుపేట గ్రామానికి చెందిన పేంద్ర సాయి కుమార్ కుమార్తె సాత్విక ని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అనైతికం

**ఏన్కూరు, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం, అనైతికమని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వైరా అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఆదేశాల మేరకు దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మదన్ లాల్ క్యాంపు కార్యాలయం నుండి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రిగా, 40 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉంటూ అవినీతి మరకలేని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, మండల నాయకులు యంద్రాతి మోహన్ రావు, నామా వెంకయ్య, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, వేముల రమేష్ బాబు, ఏరువ నవీన్, మాదినేని సాయి, పఠాన్ జలాల్ ఖాన్, పూర్ణకంటి నాగరాజు, షేక్ నజీర్, చెర్రీ, పందు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓటర్లను తొలగించాలని ఆర్డీవో కి వినతి

## ...అంగన్వాడిల సమ్మెకు సంఘీభావం తెలిపిన కొండూరు

**కల్లూరు, సెప్టెంబర్19 (మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం లో ఓటర్ జాబితాలో ఉన్న డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ కల్లూరు ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో డూప్లికేట్ ఓట్లను తొలగించాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి డూప్లికేట్ ఓటర్ల లిస్టు తో కుడిన వినతిపత్రం అందజేశారు.

అంగనవాడిలకు సంఘీభావం తెలిపిన కొండూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట 9 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని కొండూరు సుధాకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి మేనిఫెస్టోలో పొందుపరిచే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాసా వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరి జనార్ధన్, యంగళ సురేష్, మాజీ వార్డ్ మెంబర్ మైబు, బోడిమెల్లి కృష్ణారెడ్డి, అభిలాష్,నేపాల్, ముల్లంగి రమేష్, ఎక్కిరాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ నల్లగట్ల జమలయ్య,





ధరావత్ నాగరాజు,రాములు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో 33 ఏళ్ల వివాహిత మృతి

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు ఏర్పుల లింగయ్య భార్య సునీత (33) డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. గత మూడు రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఖమ్మం నగరంలోని ఆరోగ్య హాసుపత్రిలో చేరింది. పరిస్థితి విషమించడంతో డాక్టర్లు హైదరాబాద్ తరలించాల్సిందిగా సూచించడంతో... సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా తుది శ్వాస విడిచింది. గ్రామానికి తీసుకువచ్చిన మృతదేహాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న భర్తకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మృతురాలికి ఒక కుమారుడు వున్నాడు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ , బానోత్ రాంకోటి, యడ్లపల్లి శంకరయ్య, న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి సురేందర్, రామిడి రమేష్, పొన్నెకంటి రామకృష్ణ, యువజన సంఘం నాయకులు వెంపటి రాము, గణపరపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## ..ఎమ్మార్పీఎస్ డిమాండ్

**మధిర, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** స్థానిక మధిర నియోజకవర్గం కేంద్రంలో మహా జననేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ తో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సాధనకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 29 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నామని వర్గీకరణ జరిగితే ఎస్సీల్లో 59 ఉపకులాలకు సమాన న్యాయం జరుగుతుందని అందుకే ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో



అనేకమార్లు హామీలు ఇచ్చిన పాలకులు బిల్లు పెట్టే విషయంలో అలసత్వం వహిస్తూ మాదిగల్ని ఉప కులాల్ని మోసం చేస్తున్నారని ఇలానే జరిగితే రాబోయే ఎన్నికల్లో ఎంతటి వారికైనా పతనం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపూడి శ్రీను మాదిగ , ఎస్.కె దస్తగిరి, రాయవరపుదాసు మాదిగ, మంగళ పూడి పుల్లయ్య మాదిగ,మేకల వరయ్య మాదిగ, వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, బలవంతపు నరసింహారావు మాదిగ, గట్టిగుండె కిషోర్ మాదిగ కె .రాజబాబు, మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు, సక్కుర్తి శ్యామ్ మాదిగ, ఊట్కూరు, రత్నాకర్ మాదిగ పాల్గొన్నారు.

# పేదల గుడిసెల తొలగింపు చర్యలు సరికావు

## ...జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



**ఇల్లందు, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):**

ఇల్లందు మండలం , బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో గల రెవెన్యూ భూమిని గతంలో సింగరేణి, సంస్థకు కేటాయించగా,అట్టి భూమిని గత సంవత్సరం కిత్రం సింగరేణి సంస్థ గ్రామ పంచాయతీకి కేటాయించింది. ఈ భూమిలో స్థానిక గ్రామ పంచాయతీకి చెందిన నిరుపేద వృద్ధ కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నాయి. మంగళవారం ఇల్లందు తహశీల్దార్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గుడిసెల నిర్మాణ స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టరాధని,అట్టి గుడిసెలను తక్షణమే కాళీ చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ,బాధితులు సమస్యను మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య కి విన్నవించుకోగా వెంటనే స్పందించి ఘటనా స్థలికి చేరుకుని భాధితులకు కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ .పాయం స్వాతి, సీపీఎం పార్టీ ఇల్లందు మండల సెక్రెటరీ నభి, మోహనరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి,తాటి బిక్షం, బానోత్ శారదా,చెన్నూరి కృష్ణ,పెద్దినేని హరినాథ్ బాబు,శెట్టి రవి,కొండపల్లి మధారమ్మ,రావూరి సతీష్,పాయం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# సీఎంపిఎఫ్ కొరకు ప్రత్యేక పోర్టల్

## – జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్ సి బసవయ్య

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి) :** సింగరేణి సంస్థ నందు సర్వీస్ లో ఉన్న (అన్రోల్) ఉద్యోగులు మరియు అధికారులు అందరూ వారి వారి సిఎంపిఎఫ్ ఖాతాలో జమ అయిన మొత్తం సిఎంపిఎఫ్ డబ్బుల వివరాలను ఆన్లైన్ లో తెలుసుకునేందుకు వీలుగా సిఎంపిఎఫ్ కమిషనర్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేకమైన పోర్టల్ను ఏర్పాటు చేసినట్లు జిఎం పర్సనల్ వెల్ఫేర్ ఆర్ సి బసవయ్య తెలిపారు. ఈ పోర్టల్ లో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని ఉద్యోగులు మరియు అధికారులు అందరూ వారి వారి సిఎంపిఎఫ్ వివరాలను తెలుసుకొనవచ్చుని . అయితే పోర్టల్ నందు పొందుపరచిన వివరాలలో ఏవయినా వ్యత్యాసములను గమనించినట్లయితే సంబంధిత ఉద్యోగి ఆర్ఎఓ197 4సిఎంపిఎ`ఫఒ.జిఒవి.ఐఎన్/గ్రీవెన్స్ సి ఎం పి ఎ ఫ్ ఓ . జి ఒ వి . ఐ ఎ న్ (ట్చా1974ఛిర్ఝఇజా.జౌ6.జీఃఎ ు రి య ు జు జ్ఛీర్చీఃఛ్చిఛిర్ఝఇజా.జౌ6.జీః) మెయిల్ అడ్రస్ కు తమ ఫిర్యాదు వివరాలను తెలియపరచినట్లయితే సిఎంపిఎఫ్ అధికారులు ఆ ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించి సరైన వివరాలను పోర్టల్ లో పొందుపరుస్తారని బసవయ్య తెలిపారు. ఈ పోర్టల్ కేవలం ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే సంబంధించినదని, సర్వీస్ లో ఉన్న ఉద్యోగులు అందరూ ఈ సదవ కాశాన్ని వినియోగించుకొనవలసినదిగా విజ్ఞప్తి చేసారు. మరిన్ని వివరాలకు గోదావరిఖని సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లేదా కొత్తగూడెం సిఎంపిఎఫ్ ఆసిస్టంట్ కమిషనర్ వారిని సంప్రదించాలని



# కళాకారుడు, విప్లవ యోధుడు కాంపాటి చంద్రన్న

## నేడు 15వ వర్థంతి



**ఇల్లందు, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** ఇల్లందు కొమరారం నివాసి విప్లవ కమ్యూనిస్టు పార్టీ యోధుడు కళాకారుడు కాంపాటి చంద్రన్న చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలోనే ఉండి కష్టాలను, కన్నీళ్లను భరిస్తూ పోలీస్ నిర్బంధాలను లెక్కచేయకుండా విప్లవొద్యమానికి అంకితమై, తమ జీవితాలను ఫణంగాపెట్టినీతి,నిజాయితీ,నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసి అమరత్వం పొందిన ఎందరో త్యాగధనులు ఉన్నారు.ఆ వరస క్రమంలో కాంపాటి చంద్రన్న ఒకరు.

కామ్రేడ్ కాంపాటి చంద్రన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు మండలం లోని కొమరారం లో కాంపాటి సాయిలు, నాగమ్మకు జన్మించిన నలుగురు సంతానంలో 1మొదటివాడు. చంద్రం 1965 ఆగస్టు 4న జన్మించాడు. వారి కుటుంబం తినడానికి తిండి లేక కటిక పేదరికం అనుభవించేది, కటిక పేదరికానికి తోడు దళిత సామాజిక వర్గంలో పుట్టినందుకుగాను పేదరికంతోపాటు అవమానాలు, అవహేళనలు అనుభవిస్తూ బాల్యాన్ని గడిపాడు. ఆనాడు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు పూర్తిగా విరుద్ధంగా ఉండేవి. తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు, ఉండడానికి కనీసం ఇల్లు లేని చీకటి కాలంలో జీవించే రోజులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. ఇల్లందు తాలూకా లో మెజారిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ జెండా కింద ఉండేవారు. ఇల్లందు తాలూకా ఏజెన్సీ ఏరియా కావటంతో పల్లెల్లోకి వడ్డీ వ్యాపారస్తులు ప్రవేశించారు. ఆనాడు నూటికి పది రూపాయల పైనే వడ్డీ తీసుకునేవారు. అమాయక ఆదివాసులను, వారు వీరు అనే తేడా లేకుండా అందరూ దోపిడీ చేస్తూనే ఉండేవారు. 1969 లో కొమరారం ప్రాంతానికి విప్లవ కమ్యూనిస్ట్ పార్టీని, కామ్రేడ్ పోట్ల కృష్ణమూర్తి పరిచయం చేశాడు. పటేల్ పట్వారిల దోపిడీ దౌర్జన్యాల వ్యతిరేకంగా పోరాటాలు మొదలయ్యాయి. ఆ పార్టీ కూడా అనేక ప్రాంతాలకు విస్తరించింది. తునికాకురేట్లు పెంచాలని పోరాటాలతో పార్టీ అనేక ఆదివాసి ప్రాంతాలకు విస్తరించబడింది. పార్టీ ప్రజలను కదిలిస్తూ ప్రజలను పోరాటాల వైపు మళ్లిస్తూ వస్తున్నారు. 1975 నవంబర్ 3న పోట్ల రామనర్సయ్య, శ్రీపాద శ్రీహరి లను వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా చిలకలగుట్ట అడవిలో బూటకపు ఎన్ కౌంటర్లో వారి ప్రాణాలను తీసుకున్నారు. బూటకపు ఎన్ కౌంటర్ లో అమరులైన వారి మీద కానూరి తాత రచించిన ఒగ్గు కథ ప్రజలను మరింత ప్రభావితం చేసింది. కొమరారం లో 1978 లో పోట్ల రామ నరసయ్య ఒగ్గు కథను అరుణోదయ వ్యవస్థాపకులు కానూరు తాత, రామారావు, నాగన్న ల నాయకత్వంలో ప్రజలకు వివరిస్తూ విప్లవ రాగాలతో కథను ప్రారంభం నుండి చివరి వరకు ఒగ్గు కథను చెప్పారు. రామనర్సయ్య కథ విన్న ప్రజలు కన్నీరు మున్నిరైనారు. అప్పటికి కాంపాటి చంద్రంకు 12 సంవత్సరాలు ఉంటాయి. కాంపాటి చంద్రం నాన్న పద్యాలు పాడుతూ కథలు చెప్పేవాడు. ఆ వారసత్వమే కాంపాటి చంద్రానికి వచ్చింది. చంద్రం స్వతహాగా కళాకారుడు కావడంతో రామ నర్సయ్య బుర్రకథ బాగా ఆకట్టుకుంది. చిన్నతనంలోనే పార్టీ విప్లవ భావాలకు ఆకర్షితుడైన చంద్రం అజ్ఞాత దళాలలో పనిచేయడానికి నిశ్చయించుకున్నాడు. కొమరారం ప్రాంతంలో దళిత కులాలపై దళితేతర కులాలు వివక్షత చూపడం చూసి జీర్ణించుకోలేకపోయాడు. దళితుల పట్ల ఉన్న వివక్షతను రూపుమాపాలని నిర్ణయించుకున్నాడు. నక్సలైట్ దళాలు అన్ని కులాలను సమీకరించి పోరుదారిలో నడిపించడం చూసిన చంద్రం 1980లో ఆనాటి కొమరారం గ్రామ నాయకుల ద్వారా దళ నాయకుడు భాస్కర్ అన్నను కలిశాడు. అడవిలో ఆయుధం ధరించి తిరగడం ప్రారంభించాడు. కన్న కొడుకు కనబడడం లేదని తల్లిదండ్రులు వెతకని చోటు లేదు. దళం లోకి వెళ్ళాడు అని తెలిసిన తల్లిదండ్రులు బయటకు తీసుకురావాలని అనేక ప్రయత్నాలు చేశారు. అడవిలోనే ఉండడానికి ఇష్టపడిన చంద్రం బయటకు రానని మొండికేశాడు. దళాలలో ఉంటూ చిన్న వయసులోనే పాటలు పాడడం ,పాటలు రాయడం మొదలు పెట్టాడు. ఇల్లందు ప్రాంతంలో కొంతకాలం అజ్ఞాత దళాలలో పనిచేసిన తర్వాత వరంగల్ ఏరియా లవ్వాల, బంధాల, మల్లంపల్లి, ములుగు, పసర ఏరియాలలో సామ అంతిరెడ్డి దళంలో పుల్లన్నగా పేరు మార్చుకొని తిరిగాడు. చంద్ర పుల్లారెడ్డి తో ప్రత్యక్ష సంబంధాలు కూడా ఉన్నాయి. రెండు సంవత్సరాల పాటు రహస్య జీవితాన్ని గడిపి 1984లో పార్టీలో సిద్ధాంత పరమైన చర్చలు జరిగి పార్టీ చీలిపోయే ముందు తిరిగి ఇల్లందు తాలూకా దళ నాయకుడు భాస్కరన్నతో కలిసి ప్రయాణం చేశాడు. అప్పటికే పల్లెల్లో కరువు వెంటాడుతుంది. ఆర్థిక సమస్యలు, ఇబ్బందులు కుటుంబాన్ని వేధించడంతో కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉన్న చంద్రం ఇంటి దగ్గర ఉండి కుటుంబంతో జీవిస్తూ లీగల్ కార్యకర్తగా మారాడు. విప్లవ భావాలు




చంపుకోలేక రహస్య మీటింగ్ లలో పాల్గొనే కొడుకును గమనించిన తండ్రి కొడుకు తిరిగి అడవిలోకి వెళ్తాడు అనే భయంతో 1985లో బలవంతంగా చంద్రం కు చిన్న వయసులోనే పెళ్లి చేశాడు. 1985 లో పెళ్లి అయిన తరువాత పాల్వంచ కేటీపీఎస్ లో ఉద్యోగంలో చేరాడు. అక్కడున్న కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వాల్సిన జీతభత్యాలు సరిగా ఇవ్వకుండా కార్మికులను అనేక రకాలుగా మోసం చేస్తుంటే చూడలేక విప్లవ భావాలు కలిగిన చంద్రం కార్మికులను ఏకం చేసి అందరూ కలిసి కాంట్రాక్టర్ ను చితక్కొట్టారు. అదే సందర్భంలో 1991లో కాచనపల్లి ఎన్ కౌంటర్ జరిగిన తర్వాత మానసికంగా ఇబ్బంది పడుతూ తన గురువుగా ఉన్న కోటన్న ఎన్ కౌంటర్ లో మృతి చెందడంతో తన మనస్సు కుటుంబం మీద గాని,ఉద్యోగం మీద గాని లేకుండా మరలా ఉద్యమం వైపు వెళ్లాలని వెళ్ళేది. అదే సందర్భంలో ఎల్లన్నతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న సందర్భంలో కాచినపల్లి ఎన్ కౌంటర్ కు కారణమైన ప్రజాకంటకులు, పోలీస్ ఇన్ ఫార్మర్ హోంగార్డు పూనెం పాపయ్య పై ఎల్లన్న నాయకత్వంలో పోలీస్ క్యాంపు పక్కనే ప్రతీకార చర్య జరిగింది. తర్వాత ప్రజల పైన, గ్రామాల పైన పోలీస్ దాడులు విపరీతంగా పెరిగి కాచినపల్లి, కొమరారం, మాణిక్యారం లో నిర్మించుకున్న అమరవీరుల స్మారక స్తూపాలను పోలీసులు కూల్చివేస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సందర్భంలో ఎల్లన్న నాయకత్వంలో తిరిగి ఆత్మరక్షణ దళాలలో చేరాడు. ప్రజలకు మనోధైర్యం కల్పిస్తూ ప్రజలను కాపాడుకోవడం కోసం నర్సంపేట, బయ్యారం, ఇల్లందు, గుండాల ప్రాంతాలలో పనిచేసే దళాలతో తిరుగుతూ కళాకారుడుగా, సైనికుడిగా విచ్ఛిన్నకారులను ఎండగడుతూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాడు. తనలో ఉన్న కళా నైపుణ్యాన్ని ప్రజల మధ్యకు తీసుకొచ్చేందుకు తిరిగి లీగల్ గా ప్రజల మధ్య తిరుగుతూ కొమరారం ఏరియాలో భాస్కరన్న జీవిత సహచరి వసంత అక్కతో పార్టీ పనులు చేసుకుంటూ వెళ్ళాడు. కానూరు తాత నాయకత్వంలో కళాకారుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో వెన్నెల రాత్రుల్లో నిర్వహించే కోలాటం శిక్షణ శిబిరాలలో చేరాడు. గండి యాదన్న, ఏనుగుల వెంకన్న, రడం శ్రీనుతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లా లకు వెళ్లి కళా ప్రదర్శనలు ఇచ్చేవాడు. సాంస్కృతిక సైనికుడిగా, కవి, రచయిత, నటుడిగా, మిమిక్రి కళాకారుడుగా అద్భుతమైన హాస్యాన్ని పండించేవాడు. ఆనాడు జోరుగా నడుస్తున్న సారా వ్యతిరేక ఉద్యమంలో కళాకారుడుగా తాగుబోతు పాత్రను అద్భుతంగా ప్రదర్శించిన సందర్భంలో ప్రజలు చంద్రాన్ని చూసి నిజమైన త్రాగుబోతు అని కొట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కొట్టిన ప్రజలే కళాకారుడని గుర్తించి సభ అయిపోయిన తర్వాత క్షమాపణలు తెలిపిన సంఘటనలు ఉన్నాయి. ఆనాడు ప్రజలను చైతన్య పరిచేందుకు అక్షర దీపం,సారా వ్యతిరేక ఉద్యమం,బొగ్గు గని కార్మికుల జీవితాలను కండ్లకు కట్టినట్లు చూపించే బొగ్గు బాయి భాగోతంలో నటించాడు. గుట్కా వ్యతిరేకమైన ఉద్యమంలో నటించాడు. పోలీస్ కానిస్టేబుల్ గా నటించాడు.ఎల్లె సుద్దులు ఎన్నికల రాజకీయ భాగోతములలో కళా సైనికుడిగా సిన్సియర్ గా కళా రంగంలో పనిచేశాడు. కామ్రేడ్ చంద్రం కొన్ని సందర్భాలలో తాను మానసికంగా ఇబ్బంది పడిన సంఘటనలు గురించి తన కుటుంబ సభ్యులకు చెబుతూ ఉండేవాడు, అది 1996 కామ్రేడ్ ఎల్లన్న ఎన్ కౌంటర్ కంటే వారం పది రోజుల ముందు దళ సమావేశాలు నిర్వహిస్తుండగా కామ్రేడ్ ఎల్లన్న స్వయంగా నేను మరణిస్తే ఎలా ఏడుస్తావో మిమిక్రీ చేయమని అడిగాడు. ఎంత అడిగినా నేను అది చేయలేనని చెప్పినా కామ్రేడ్ ఎల్లన్న వినకుండా నువ్వు తప్పకుండా చేయాలని పట్టు పట్టినప్పుడు మిమిక్రీ చేసి ఏడవడం మొదలుపెట్టడంతో అక్కడ ఉన్న దళ సభ్యులు నాయకులు అందరూ భోరున విలపించారు. ఆ కొద్ది రోజులకే కామ్రేడ్ ఎల్లన్న పోలీస్ ఎన్ కౌంటర్ లో అమరుడయ్యాడు. కామ్రేడ్ ఎల్లన్న మరణం చంద్రన్న ను మరింత కుంగతీసింది. అప్పటినుండి మిమిక్రీ చేయడం పూర్తిగా మానేశాడు. అందుకే కామ్రేడ్ ఎల్లన్న పై అద్భుతమైన పాటను రచించాడు. మా కన్నుల్లో నీ రూపు కదలాడుతున్నది ఎల్లన్నో.. మా గుండెల్లో నీ రూప గూడు కట్టుకున్నది ఎల్లన్నా .. అంటూ చంద్రం మనసులో ఉన్న భావాన్ని పాట రూపంలో వ్యక్తీకరించాడు. ఈ సంఘటనను తను మరణించేంతవరకు పదే పదే చెబుతూ బాధపడేవాడు కాంపాటి చంద్రన్న. ప్రజలలోకి సొచ్చుకొని పోయి ప్రజలను సమీకరించడంలో మంచి నేర్పరి. ప్రజల మధ్య వచ్చిన వైరుధ్యాలను సునాయాసంగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొంది మంచి నాయకుడి గా పేరు సంపాదించుకున్నాడు. పార్టీ ఆదేశిస్తే వెనుక ముందు చూడకుండా ఏ ప్రాంతానికైనా వెళ్లి పనిచేయడానికి ముందు వరుసలో ఉండేవాడు. అందులో భాగంగానే కారేపల్లి ప్రాంతంలో చీమలపాడు ఏరియాలో పనిచేశాడు. తన అవసరం ఏ ప్రాంతంలో ఉన్నా ఆ ప్రాంతానికి వెళ్లి పనిచేయడానికి సిద్ధంగా ఉండేవాడు. 1997 కాలంలో టేకులపల్లి ప్రాంతానికి గుండాల-టేకులపల్లి సబ్ డివిజన్ నాయకుడిగా వెళ్ళాడు. టేకులపల్లి మండలంలో గంగారం, కిష్టారం, అనిశెట్టిపల్లి, శెంబునిగూడెం ఏరియాలలో ఆదివాసి, గిరిజన, దళితులకు వందలాది ఎకరాల పోడు భూములను కొట్టించి పంచిపెట్టాడు. టేకులపల్లి మండలంలో దేవాదాయ, బంజర, ప్రభుత్వ జంగు భూములను పేద ప్రజలకు పంచిపెట్టాడు. కొండంగుల బోడు, బిల్లుడు తండా, కొత్త తండా, బొమ్మనపల్లి, శెంబునిగూడెం గ్రామాలు పార్టీ వాసన కూడా తెలియని గ్రామాలు. అలాంటి గ్రామాలలో పార్టీకి నూతన సంబంధాలను తెచ్చి ఆ ప్రాంతంలో పార్టీ బలమైన నిర్మాణానికి పూనుకున్నాడు. ఈ కొత్త ప్రాంతంలో ప్రజలను ఉత్తేజపరిచేందుకు తన పెద్ద కొడుకు (చిన్న వయసు అయినప్పటికీ) కాంపాటి పృధ్వీని అనేక ప్రాంతాలకు తీసుకెళ్లి పాటలు పాడించేవాడు. బహిరంగ సభ వేదికలలో ఒకే స్టేజి మీద ఇద్దరు కలిసి గోచి, గోంగడి, గజ్జలు కట్టుకొని ప్రదర్శనలు ఇస్తూ అడుగులు వేసేవాళ్ళు, ఆనాడు చంద్రం కొడుకుకు ఇచ్చిన ప్రేరణ నేటికీ కొనసాగుతూ వస్తుంది. ఈ ప్రాంతంలో ఉన్న యువకులను ఉద్యమాలలో ప్రోత్సహిస్తూ కొండంగుల బోడు గ్రామానికి చెందిన జర్పుల సుందర్ ను పూర్తి కాలం కార్యకర్తగా ప్రోత్సహిస్తూ అభివృద్ధి చేశాడు. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల నుండి మంచి ఆదరణ పొందాడు. విప్లవ పార్టీ ఆర్గనైజర్ గా పార్టీ ఆర్థిక పరిస్థితులు ప్రజలపై ఆధారపడాలని ఉంది. ఈ పరిస్థితుల్లో అన్ని ప్రాంతాలు కాలినడకతోనే తిరుగుతూ ప్రజా సంఘాలు,పార్టీ నిర్మాణం చేపట్టాడు. పార్టీ రాజకీయాలను నిలబెడుతూ అన్ని విప్లవ పార్టీలు,రాజకీయ పార్టీల నాయకులతో స్నేహ స్వభావంతో తిరిగాడు. కుటుంబాన్ని ఎన్ని ఆర్థిక పరిస్థితులు వేధించినా ఏనాడూ కలత చెందకుండా చిరునవ్వుతో ప్రజలతో మమేకమై పార్టీ పనిచేసుకుంటూ వెళ్ళాడు. తప్పుడు పద్ధతులకు అవకాశం ఇవ్వకుండా విప్లవ నిబద్ధతకు కట్టుబడి పని చేశాడు. చంద్రం జీవితంలో కుల వివక్షతను ద్వేషించాడు. అందుకే కొమరారంలో మొట్టమొదటి కులాంతర వివాహాన్ని ప్రోత్సహించి పట్టుబట్టి ఆ వివాహానికి శ్రీకారం చుట్టాడు. ఆ తర్వాత తను ఏ ప్రాంతంలో ఉన్నా తనను ప్రేమజంటలు ఆశ్రయిస్తే వారికి ఆశ్రయాన్ని కల్పించి, పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరుల కుటుంబాలలో ఉంచి ఎన్ని ఆటంకాలు ఎదురైనా వారిని ఒకటి చేసేంతవరకు నిద్రపోయేవాడు కాదు. టేకులపల్లి మండలం బోడు గ్రామానికి చెందిన గంగాధర భాస్కర్, కంకణాల జ్యోతి వీరి వివాహం చేసే సందర్భంలో జ్యోతి రెడ్డి సామాజిక వర్గం కావడం వలన ఆ కుటుంబం పెళ్లికి అంగీకరించకపోవడంతో పోలీస్ తప్పుడు కేసులు ఎదుర్కొంటూ, వారి వివాహాన్ని మహిళా సంఘం నాయకురాలు ఎట్టి సుభద్రా చంద్రం లు కలిసి చేశారు. టేకులపల్లి ఉద్యమంలో తన తోటి సహచరులుగా ఉన్న నాయకత్వంతో మంచి మిత్రుడు గా వారితో కలిసి పని చేశాడు. కాంపాటి చంద్రమంటే టేకులపల్లి లో ఉన్న ప్రతి కుటుంబానికి మంచి మిత్రుడుగా పంచ ప్రాణంగా ప్రేమిస్తారు. మండలంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి వెన్నుదన్నుగా ఉంటూ ముందుకు పోయేవాడు. అనేక సంవత్సరాల నుండి షుగర్, బీపీ, కిడ్నీల సమస్యతో బాధపడుతున్న వాటిని లెక్కచేయకుండా పార్టీ పని చేసుకుంటూ ముందుకు సాగేవాడు. అన్ని వ్యాధులు ఒకేసారి తన మీద దాడి చేయడంతో కాంపాటి చంద్రం సెప్టెంబర్ 20, 2009 లో మరణించాడు. కాంపాటి చంద్రం అమరుడై 2023 సెప్టెంబర్ 20 నాటికి 14 సంవత్సరాలు పూర్తయి 15వ వర్ధంతి ప్రారంభమవుతుంది. అప్పుడే కాంపాటి చంద్రన్న మరణించి 14 వసంతాలు నిండయాంటే నమ్మలేని నిజంగా అనిపిస్తుంది. మరణం బరువెక్కిన నిజమే కావచ్చు కానీ చంద్రం బ్రతికిన కాలమంతా విప్లవ వసంతకాలమే. చంద్రం జీవించినంత కాలం విప్లవమే ఊపిరిగా జీవించాడు. నూతన సమాజం కోసం నిరంతరం కలలుగంటూ చివరి వరకు ఆచరణలోనే జీవించాడు. విప్లవోద్యమాన్ని వదలకుండా చిన్ననాడే చేతినిండా ఎర్రజెండాను పట్టుకొని అమరుల రక్తపు మరకలతో తడిచిన జెండాను గుండెలకు అద్దుకొని, అమరుల త్యాగాల బాటలో ప్రయాణించిన చంద్రన్న మార్గం నాడు, నేడు, నిరంతరం అనుసరణీయమే!

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన



**భద్రాచలం, సెప్టెంబర్ 19( మనం న్యూస్):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న ప్రదేశానికి రాష్ట్రం నుంచి కాక ఇతర ప్రాంతాల నుంచి గణేష్ నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తుంటారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మన పైన ఉందని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. మంగళవారం నాడు గణేష్ నిమజ్జనం చేసే ప్రదేశాలను ఆమె ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో సుదూర ప్రాంతాల నుంచి గణేష్ నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తూ ఉంటారని,వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మన పైన ఉందని అలాగే పండుగ అయిన మూడో రోజు నుంచి వినాయక ప్రతిమలు గోదావరిలో నిమజ్జనం చేయడానికి భక్తులు వస్తారని వారి కోసం ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చివరి రోజు చాలామంది భక్తులు వస్తున్నందున నిమజ్జనం చేసే చోట భారీకేట్లు నిర్మించాలని,అలాగే క్రేన్లు,గజ ఈత గాళ్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గోదావరి బ్రిడ్జిపై నుంచి వచ్చే వాహనాలు అలాగే చర్ల,కూనవరం నుంచి వచ్చే వాహనాల కొరకు ట్రాఫిక్ పోలీసు నియంత్రణ పాటించి ఎవరు ఇబ్బందులు పడకుండా క్రమ పద్ధతిలో వాహనాలను తరలించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. భక్తులు ఎవరు గోదావరి లో దిగకుండా చూసుకోవాలని అన్నారు.ముఖ్యంగా ప్రతిచోట లైటింగ్,శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పబ్లిక్ అడ్రస్ సిస్టం ప్రకారము భక్తులందరికీ తెలియజేసే విధంగా సూచనలు ఇస్తూ ఉండాలని,ఐ టి సి, సింగరేణి వారు ఏర్పాటు చేసిన క్రేన్లను సిద్ధంగా ఉంచుకొని వచ్చిన వినాయక ప్రతిమలను భక్తులు రాకుండా వారే స్వయంగా గోదావరి నిమర్జనం చేసే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి శానిటేషన్ సిబ్బంది చెత్త ఏర్పడకుండా శుభ్రం చేస్తూ ఉండాలని,అక్కడక్కడ డస్ట్ బీన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని అవసరమైతే స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన శిబిరాలలో వారికి మంచినీళ్లతో పాటు అల్పాహారము అందే విధంగా సంబంధిత ఆర్డీవో చూసుకోవాలని ఏమాత్రం నిర్లక్ష్యం జరిగిన సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. పోలీస్ శాఖ సిబ్బంది,ట్రాఫిక్ పోలీసు, ఫైర్ శాఖ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి భద్రాచలం గోదావరిలో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులకు సహాయ సహకారాలు అందించి వారు నిమజ్జనం చేసిన తర్వాత శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని వారి గమ్య సురక్షితంగా వెళ్లే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఆర్డీఓ మంగీలాల్ ,పరితోజ్ పంకజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సామాజిక ప్రగతి

## – జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనంప్రతినిధి):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కొత్తగూడెం ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కి నె న్న ర ం సా ని లో మంగళవారం జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న న్యాయమూర్తి జి భానుమతి మాట్లాడుతూ , నేటి బాలలే రేపటి పౌరులని,గ్రామాల నుండి వచ్చి చదువుకునె పిల్లలకు ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డం కాకూడదని గొప్ప స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతోనే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని సందర్భంగా తెలిపారు.క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. తామర పువ్వు కూడ మలీనం నుండే వికసిస్తుందని అలాగే పరిస్థితులు ఎలా ఉన్నా చదువు లో గొప్పగా రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని తమ తల్లిదండ్రులు మరియు గురువులను గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, మహిళా ప్రతినిధి మనోరమ, గేమింగ్ సెక్రటరీ పిట్టల రామారావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, సి డబ్ల్యూ మేంబర్ అంబేద్కర్, అనుబ్రోలు రాంప్రసాదరావు, మహిళ న్యాయవాదులు జీకే అన్నపూర్ణ, గాదే సునంద న్యాయ సహాయకులు జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, పాల్వంచ రూరల్ ఎస్త్స, కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్,పారా లీగల్ వాలంటీర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# జలగం రామారావు మరణం పట్ల తుమ్మల సంతాపం



**ఖమ్మం, సెప్టెంబర్ 19(మనం బ్యూరో) :** మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళ రావు సోదరుడు, ఆల్ ఇండియా వెలమ సంఘం మాజీ అధ్యక్షులు కెప్టెన్ జలగం రామారావు మృతి పట్ల మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. హైదరాబాదు లోని జలగం ప్రసాద్ నివాసంలో ఉన్న రామారావు భౌతిక గాయానికి నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# జలగం రామారావు మృతికి పొంగులేటి సంతాపం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు సోదరుడు ఆల్ ఇండియా వెలమ సంఘం మాజీ అధ్యక్షుడు కెప్టెన్ జలగం రామారావు మంగళవారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో ఆయన మృతదేహాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో పొంగులేటితో పాటు తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు తదితరులున్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న కొత్తగూడెం నియోజకవర్గం

## ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



**పాల్వంచ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్) :** అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా కొత్తగూడెం దూసుకుపోతోందని ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నాడు పాల్వంచ మున్సిపాలిటీలోని గిరిజన ప్రాంతాల్లో వనమా సుడిగాలి పర్యటన చేశారు. పేట చెరువు, పిల్లవాగు, కొత్తూరు, గుడిపాడు, శ్రీనివాసపురం కాలనీ, కుంటి నాగులగూడెం ప్రాంతాల్లో పర్యటించారు. కోటి రూపాయల వ్యయంతో వైకుంఠధామం ప్రారంభించారు. 7 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వనమాకు ఘన స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించి,సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం.సీఎం కేసీఆర్ నేతృత్వంలో కొత్తగూడెం అభివృద్ధికి కోట్ల నిధులు. హైదరాబాద్- సికింద్రాబాద్ లాగా కొత్తగూడెం- పాల్వంచను తీర్చిదిద్దుతున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కొత్తగూడెం పాల్వంచకు ఒకేసారి 215 కోట్లు మంజూరు చేయించానన్నారు. ప్రతిపక్షాలు తెలంగాణ అభివృద్ధిని తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో వనమా రాఘవేంద్రరావు, డిసి ఎంఎస్,వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఏ. స్వామి, డి ఈ మురళి, ఏ ఈ . రాజేష్, బి.ఆర్.ఎస్ , పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,వర్కింగ్ అధ్యక్షులు ఎస్వీఆర్కె ,ఆచార్యులు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్,డైరెక్టర్లు కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, బి.ఆర్.ఎస్,మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాశరావు, బిఆర్ఎస్,నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దాసరి నాగేశ్వరరావు, వై. రమణమూర్తి నాయుడు, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, సమ్మయ్య, ధూళిపాల కుమారస్వామి, చల్లగుండ్ల వీరభద్రం, ఎలమర్తి రవి, ధూళిపాల గోపాలకృష్ణ,అరెం ప్రశాంత్,పరిమి రామకృష్ణ,రేనాటి శ్రీను, ఊకే భద్రయ్య, ఆరుట్ల లక్ష్మణాచారి, కురుసం దసరజు, కురుసం రమేష్, సుబ్బారావు వెంకటేశ్వరరావు, నవభారత్ ఆనంద్తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చాలి

## – టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :** తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సిఐటియు, ఏఐటీయూసీ)చేస్తున్న నిరవధిక సమ్మెకు టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ గత 9 రోజులుగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న ఈ నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ తరపున తమ మద్దతు ఉంటుందని, స్వరాష్ట్రం ఏర్పడ్డాక భారాస ప్రభుత్వంలో శ్రమ దోపిడీ ఇంకా ఎక్కువ అయిందని, ప్రభుత్వ శాఖలన్నింటిలోను, నిత్యం రాష్ట్రంలో ప్రతి చోట ఉద్యోగులు, శ్రామికులు వారి కనీస హక్కులకై పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల్లో అంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని, కొన్ని సంవత్సరాలుగా వారు పేద ప్రజలకు తమ సేవలను అందిస్తున్నారని, అయినా వీరికి కనీస వేతనం కానీ,పెన్షన్, ఇఎస్ఐ,ఉద్యోగ భద్రతను కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఇకనైనా వీరి సమస్యలను తీర్చకపోతే కాంగ్రెస్ పార్టీ వీరికి అండగా ఉంటుందని, రేపు అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మండల అధ్యక్షుడు కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

# ప్రజల భద్రత నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

## ఎస్పీ చంద్ర మోహన్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 19(మనం ప్రతినిధి):** ప్రజల భద్రత నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ అన్నారు. మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ టౌన్ సిఐ సతీష్ ఆధ్వర్యంలో మంగళవారంనాడు సాయంత్రం సమయంలో పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీ చట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.సరైన ధ్రువ పత్రాలు లేని నలభై ద్విచక్రవాహనాలు 25000 రూపాయల విలువ గల మద్యం, 3000 రూపాయల విలువ గల అల్లుమియం కాపర్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ చంద్ర మోహన్ మాట్లాడుతూ..... అసాంఘిక కార్యకలాపాలపై పాత నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు.స్దానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వుండాలని సూచించారు. నేరాల నివారణ చర్యలలో భాగంగా స్దానిక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వుండాలని బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్ ఈమెయిల్స్ కు స్పందించవద్దని ఏ బ్యాంక్ సిబ్బంది అయిన కార్డ్ నంబర్ పిన్ ఓటిపి సివివి వివరాలను ఎప్పుడూ అడిగే అవకాశం లేదని వివరించారు. ఒకవేళ ఎవరైనా అడిగితే వారు సైబర్ నేరగాళ్లని గుర్తించాలని అన్నారు. బ్యాంక్ రేటు కంటే తక్కువ వడ్డీ రేటుకు లోన్స్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. అనుమతి లేని ప్రవేటు చీట్స్ ఫండ్స్ లో చేరి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలో అయిన డయల్ 100 నంబర్ కు లేదా స్దానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, టౌన్ సీఐ సతీష్, రూరల్ సిఐ రమేష్,బయ్యారం సీఐ , ఎస్ఐలు యాభై నాలుగు మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# కాంగ్రెస్ అభయహస్తం 6 గ్యారంటీ కార్డుల పంపిణి

## అస్సాం పిసిసి అధ్యక్షులు భూపెన్ కుమార్ బోర, డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి



**కురవి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** మండలంలోని బలపాల లింగ్యాతండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం 6గ్యారంటీ కార్డుల పంపిణి కారక్రమం మంగళవారం టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, డోర్నకల్ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భూపెన్ కుమార్ బోరకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మెరుగు సత్యనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి, జిల్లా ఎస్టీసెలు ఉపాధ్యక్షుడు గుగులోత్ లాలూ నాయక్, కురవి మండల బాధ్యులు వద్దుల మహేందర్ రెడ్డి, డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్, మరిపెడ బాధ్యులు కోటా వెంకటరెడ్డి, చిన్న గూడూరు మండల అధ్యక్షులు గుగులోత్ బిక్కు నాయక్, దంతాలపల్లి మండల బాధ్యులు భరత్ బాబు, నరసింహులపేట మండల బాధ్యులు చంద్రారెడ్డి, సిరోల్ మండల బాధ్యులు బద్రు నాయక్ ,నాయకులు మాలోత్ రాజ్ పుత్ శ్యామల శ్రీనివాస్ ఎడ్ల వెంకన్న బాదె వీరభద్రం,తార చంద్,అనిల్,ఉపేందర్ గౌడ్,పడితి,యువత,మహిళలు,నెహ్రూ నాయక్ అభిమానులు,కార్యకర్తలు,తటితరులు పాల్గొన్నారు

# తీగలవేణి, గోవిందాపురం గ్రామాల కాంగ్రెస్ కమిటీల ఎన్నిక



**గూడూరు, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మండలంలోని తీగల వేణి, గోవిందా౼ పురం గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ, యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఎన్నుకున్నారు. తీగల వేణి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దారవత్ హెమ్లు నాయక్, ఉపాధ్యక్షుడుగా గడ్డం బాబు, ప్రధాన కార్యదర్శిగా మూడు వీరన్న, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుగాగుగులోత్ రవికుమార్‌ను ఎన్నుకున్నారు. గోవిందాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా బాణోత్ భగవాన్, ఉపాధ్యక్షుడుగా కట్రోజు వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శిగా మూడ్ వీరన్న, లక్ష్మి పురం గ్రామ కమిటీఅధ్యక్షులుగా వాంకుడోత్ నవీన్, ఉపాధ్యక్షులుగా బానోత్ హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ కిషన్ , గ్రామ యూత్ అధ్యక్షుడుగా అజ్మీర అజయ్ ఎన్నికయ్యారు. పాటి మీది తండ గ్రామ అధ్యక్షులుగా బానోతు వాగ్య, ఉపాధ్యక్షులుగా బాదావత్ కాలియా, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ నరసింహ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల పోరం కన్వీనర్ వేం వాసుదేవా రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల నాయకులు గోపగాని యాదగిరి, మండల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**పెద్దవంగర, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రం రామ ఉపేందర్ గార్డెన్ లో ఈ నెల 25వ తారీఖు సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి నిర్వహించే మెగా జాబ్ మేళాకు మండలంలోని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా డిఆర్డిఓ అధికారులు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బ్యాంకింగ్, సెక్యూరిటీ గార్డ్, ఆటోమొబైల్, ఇన్సూరెన్స్, ఫార్మ, ప్రముఖమైన కంపెనీలలో వరంగల్, హైదరాబాద్ లాంటి మహానగరాలలో ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి, ఆపైన చదివినటువంటి స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, బయోడేటా ఫామ్, 2 పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, తదితర ధ్రువపత్రాలన్నింటిని తీసుకొని ఇంటర్వ్యూ కు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందగలరని, ఈ మెగా జాబ్ మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే గ్రామాల అభివృద్ధి

## ఉల్లేపల్లి సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్



**మరిపెడ, సెప్టెంబరు 19(మనం న్యూస్):** ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని, అనునిత్యం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఆయన ప్రజాప్రతినిధులు పని చేస్తున్నారని మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన ఉల్లేపల్లి జీపీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు చొరవతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. జీపీ అభివృద్ధి కోసం రూ.28లక్షలు మంజూరు చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు రెడ్యానాయక్ మరో మారు గెలుపొందుతారని, డోర్నకల్ గడ్డమీద బీఆర్ఎస్ జెండా మరోమారు ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత వీరన్న, సెక్రటరీ మధుకర్, తెరాస గ్రామ అధ్యక్షుడు మోర వెంకన్న, మండల నాయకులు చలమళ్ళ శ్రీనివాస్ రెడ్డి, జనయ్యా, శ్రీను, వెంకన్న, సుంకిరెడ్డి, మల్లా రెడ్డి, వంకాయలపాటి తిరుమల రావు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ



**కేసముద్రం, సెప్టెంబర్ 19( మనం న్యూస్ ):** కేసముద్రం , ఇనుగుర్తి మండలాలలోని వివిధ ఎరువుల షాపులను మంగళవారం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి డీలరు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే రైతులకు అమ్మకం చేయాలన్నారు. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్, గోదాం బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని వారు కోరారు. డీలర్లు రైతులకు ఈపాస్ మిషన్ , ఆధార్ ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని వారు కోరారు. ఎవరైనా డీలర్లు పైన తెలిపిన విధంగా ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులను రైతులకు సప్లై చేయడం ద్వారా మాత్రమే కంపెనీలకు సబ్సిడీలు వెళ్లే అవకాశం ఉన్నందున ప్రతి డీలరు ప్రతి రైతుకు ఆధార్ నెంబర్ ద్వారా ఈ పాస్ మిషన్ ద్వారా సరఫరా చేయాలని ఎవరైనా డీలర్లు పైన తెలిపిన నియమాలను అతిక్రమించినట్లయితే ఎరువుల చట్టం 1985 ప్రకారం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతు సోదరులు ఎరువుల కొనుగోలుకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డులను తీసుకువచ్చి ఎరువులను పొందాలని ఏఓ తెలిపారు.

# దంతాలపల్లి పాఠశాల ఉన్నతమైన చరిత్ర కలది..

## –నూతన ప్రదానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి



**దంతాలపల్లి, సెప్టెంబర్19(మనం న్యూస్):** మండలఉన్నత పాఠశాల ఉన్నతమైన చరిత్ర కలిగిందని,బదిలీపై నూతనంగా వచ్చిన పానెల్ గ్రేడ్ హెడ్మాస్టర్ పి.వేణు మాధవరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ దంతాలపల్లి ఉన్నత పాఠశాలకు ఉన్నతమైన చరిత్ర కలదని ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవడం జరిగిందని,విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని తమ భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యాయ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,యాకుబ్ అలీ,ప్రవీణ్ రెడ్డి,రవి చందర్, మంజుల ,హారిక హరిబాబు ,రేణుకా దేవి కుమారస్వామి ,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు బ్రోచర్ ని ఆవిష్కరించిన పువ్వాళ్ల



**వైరా రూరల్, సెప్టెంబర్ 19(మనం న్యూస్)ః** మండలంలోని గన్నవరం గ్రామాలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, గన్నవరం మాజీ సర్పంచ్ శీలం సీతారావమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 06 గ్యారంటీ కార్డు పోస్టర్లను డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత 4.5 కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ కలలను సాకారం చేసేందుకు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. అనేక సంక్షేమ పథకాలను అందించడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా నాయకులు పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, నియోజకవర్గ నాయకులు బానోత్ విజయబాయ్, పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేకర్ గౌడ్, వైరా నియోజకవర్గ ఇంఛార్జి మద్దినేని రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వైరా పిఎసిఎస్ ఛైర్మెన్ బొర్రా రాజశేఖర్, ఎంపీటీసీ సభ్యులు మట్టూరి కృష్ణారావు, వైరా నియోజకవర్గ ఐదు మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, స్వర్ణ నరేంద్ర, మంగిలాల్, వైరా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణా ప్రసాద్, పోదిల హరినాథ్, రాంపుడి రోశయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, తోటకూర గోపి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మ రోశయ్య, ధార్న రాజశేఖర్, పనితి సైదులు, శీలం నాగి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు యారమల వెంకటేశ్వర రెడ్డి, యెన్నం వెంకట కోటిరెడ్డి, శీలం కోటి రెడ్డి, అయిలురి కోటి రెడ్డి, యన్న ఉమ, శీలం చెన్నరెడ్డి, శీలం రంగారెడ్డి, వాన్నపురపు కొండలు, కారుమంచి జమలయ్య, బండి వెంకటీ, కారుమంచి ఏసు, కారుమంచి రవి, దనపర్తి రాము, కారుమంచి దేవదానం, కారుమంచి వజ్రమ్మ, కారుమంచి యేబు, వాడపల్లి రామారావు, వెంపటి నాగేశ్వర రావు, తోటకూర వీరబాబు, బత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

## బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న



**గార్ల, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని గార్ల మండల బిఎస్పి పార్టీ అధ్యక్షులు అజ్మీర వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత తొమ్మిది రోజులుగా అంగన్ వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం గార్ల మండల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి అల్పాహారంగా అరటిపండ్లను అందించారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సేవలందిస్తున్న అంగన్వాడీ కష్టాలను అధికార ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీసం 26000 వేలు ప్రథమ భీమా రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగనవాడీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గార్ల మండల అధ్యక్షుడు అజ్మీరా వెంకన్నతోపాటు ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్, తారక మురళీకృష్ణ ,గాంధీ, సంపత్, వినోద్ ,భీమ్ సింగ్, బిఎస్పి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యానాయక్ తోనే అభివృద్ధి సాధ్యం



**కురవి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)ః** డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం రెడ్యానాయక్ తోనే సాధ్యమని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. కురవి మండలం కంది కొండ గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ వడ్డురి పద్మా తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రెడ్యానాయక్ సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందుబాటులో వస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో చెల్లవని అన్నారు. అభివృద్ధికి పర్యాయపదం రెడ్యానాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి సురేష్,సీనియర్ నాయకురాలు హేమలత,సీనియర్ నాయకులు బండి మాదయ్య,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వడ్డురీ మహేష్,నాయకులు మోదుగుల గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాడిపల్లి రాములు, బాబురావు,అమీర్,సుశాంత్,సృజన్ కుమార్,వార్డ్ మెంబర్ జానీ,నాయకులు చిన్న,ఖాదర్,పాషా,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 9వరోజు అంగన్వాడీలు భిక్షాటన చేస్తూ నిరసన

**దంతాలపల్లి, సెప్టెంబర్19(మనం న్యూస్)ః** మండలం కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న రాష్ట్ర క్యాప్త సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం వారి సమస్యాలను పరిష్కారం చెయ్యకుండా జాప్యం చేస్తుందని దంతాలపల్లి లో అంగన్వాడీలు బిక్షగాటన కార్యక్రమం చేపట్టారు. అధికార కార్యాలయలలో,షాపుల్లో,ప్రజాప్రతినిధులను,నాయకులను వారు కలిసి అంగన్వాడీ లసమస్యల నూ తెలీయా పరుస్తూ భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట,కేంద్ర ప్రభుత్వాలు స్పందించి మా సమస్యలను పరిష్కరించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు,లేని యెడల మా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘము నాయకులు అనుమాండ్ల రమాదేవి,విజయ,మంజుల,పంతం వెంకట లక్ష్మీ, ఉమా,లక్ష్మి,మీర,మురగుండ్ల స్వరూప,నీలవమ్మా,గంగమ్మ,మాధవి,తదితరులు పాల్గొన్నారు



# గిరిజన గ్రామాల్లో

(మొదటి పేజీ తరువాయి)

లేని గ్రామాల జాబితా అందచేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. మంచినీటి సౌకర్యం లేని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల జాబితా అందచేయాలని చెప్పారు. ఐటిడిఏ ద్వారా నిర్వహిస్తున్న పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని గిరిజన సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. ప్రభుత్వ భూములు అందుబాటులో కారణంగా 15 గ్రామ పంచాయతీలకు భవనాలు నిర్మాణానికి స్థల సమస్య ఏర్పడిందని, వీటి నిర్మాణానికి అటవీశాఖ ద్వారా స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో డిజిటల్ ల్యాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని చెప్పారు. 21 వైకుంఠధామాల్లో నీటి సరఫరా కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రైకార్, యంఎస్ఎంఈ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు రుణాలు మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎల్డియంకు సూచించారు. రుణాలు మంజూరు ప్రక్రియపై బ్యాంకు కంట్రోల్స్లు సమావేశం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గిరిజన కళాకారులు తయారు చేసే హస్తకళలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. రైతు ఉత్పత్తి సంఘాలు ద్వారా రైతులు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుతో ఆదాయం పెంచే మార్గాలను అన్వేషణ చేయాలని చెప్పారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులో ముఖాముఖి నిర్వహించారు. శిక్షణలో మెలకువలు నేర్చుకుని, ఉపాధి రంగంలో రాణించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు,సహకార అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిఈఓ వెంకటేశ్వరచారి,ఆర్సిఓ డేవిడ్ రాజు, గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ, ఎస్ఓ సురేష్ పాల్గొన్నారు.

# మన ఊరు–మన బడి

(మొదటి పేజీ తరువాయి)

సరఫరా జరిగినట్లు ఆయన తెలిపారు. 41 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువ, 89 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువ ఇజిఎస్ పనులు జరిగినట్లు ఆయన అన్నారు. పనులు పూర్తయిన వెంటనే ఎఫ్టిఓ లు జనరేట్ చేయాలన్నారు. పనుల విషయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఓనర్షిప్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనులు ప్రతిరోజూ జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఇంజనీరింగ్ అధికారులు పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పనుల పూర్తికి చర్యలు వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇ లు, డిఇ లు, మండల విద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్‌లో జోష్..

(మొదటి పేజీ తరువాయి)

మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా ఇచ్చారని, ఇప్పుడు కూడా అధికారంలోకి రాగానే ఆరు హామీలను అమలు చేస్తారని నాయకులు చెబుతూ ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పటికే జోడో యాత్రలు, ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాలతో ప్రజల వద్దకు వెళ్లిన నాయకులు ఇప్పుడు ఆరు గ్యారంటీ కార్డులతో వెళ్తున్నారు.

**చరిత్ర రిపీట్ కానుందా...?**

2014, 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్ అప్పటి టిఆర్ఎస్‌కు ఒక స్థానం మాత్రమే లభించింది. మిగతా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు మిత్రపక్షాలు గెలుపొందాయి. 2018 ఎన్నికల తర్వాత జిల్లా రాజకీయాల్లో అనేక మార్పులు సంభవించాయి. అసెంబ్లీ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలోనూ బిఆర్ఎస్ విజయదుందుభి మోగించింది. దీంతో జిల్లాలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇటీవల ఆ పార్టీని విబేధించి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభ ద్వారా జిల్లా కాంగ్రెస్‌లో ఊపు వచ్చింది. పాలేరు టికెట్ దక్కకపోవడంతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుదీర్ఘ చర్చల అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. వీరిద్దరి చేరికలతో కాంగ్రెస్‌కు అదనపు బలం చేకూరినట్లయింది. ఉమ్మడి జిల్లాలో పొంగులేటికి, తుమ్మలకు బలమైన క్యాడర్ ఉంది. వీరు కాంగ్రెస్ విజయానికి పూర్తి స్థాయిలో సహకరించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు బలంగా, గ్రూపు విబేధాలు లేకుండా కనిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయింపు అనంతరం కొట్లాటలు లేకుండా ఐక్యంగా ఉంటుందా అనేది కూడా వేచి చూడాల్సిందే. మరో పక్క అధికార పార్టీ ఈ సారి ఎలాగైనా జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని పైకి చెబుతున్నా ఆ పరిస్థితులైతే కనిపించడం లేదు. నాలుగైదు స్థానాలు మాత్రం గ్యారంటీ అని ఆ పార్టీ నాయకుల అంచనా వేస్తున్నారు. చివరకు కాంగ్రెస్ తన పట్టును నిలబెట్టుకుంటుందా లేదా అధికార పార్టీ ఈసారి అన్ని నియోజకవర్గాల్లో పాగా వేస్తుందా అనేది భవష్యత్‌లో తేలనుంది.